నమస్తే తెలంగాణ

రాజన్న సిరిసిల్ల

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 15°

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntrajanna.com పేజీలు : 16



ఆలయ కళాభవన్‌లో శివదీక్షాపరులు

మార్మోగిన శివనామస్మరణ

- మండల దీక్ష తీసుకున్న 200 మంది శివస్వాములు → 6





తంగళ్లపల్లిలోని కస్తూర్బా విద్యాలయం

'కస్తూర్బా'లో ఇంటర్ విద్య

- విద్యాలయాల అప్‌గ్రేడేషన్ → 2
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమలు
- నిరుపేదలకు సువర్ణావకాశం
- సీఎం నిర్ణయంపై విద్యార్థినుల హర్షం

కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు కోసం రాష్ట్ర సర్కారు వడివడిగా అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగానే ప్రభుత్వ బళ్ల బలోపేతంతోపాటు డ్రాపవుట్లను తగ్గించేందుకు కసరత్తు చేపట్టింది. తాజాగా కస్తూర్బా విద్యాలయాలను అప్‌గ్రేడ్ చేసి, ఇంటర్మీడియెట్ విద్యా బోధన చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు చేయనుండగా, నిరుపేద విద్యార్థినుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. -రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తే తెలంగాణ

మడమ తిప్పని ధీశాలి సావిత్రీబాయి



- జేసీ యాస్మిన్‌బాషా
- పూలేకు ఘన నివాళి
- 40 మంది ఉపాధ్యాయురాళ్లకు సన్మానం

↓ 3

◄ మాట్లాడుతున్న జేసీ యాస్మిన్‌బాషా

దేశానికే ఆదర్శంగా నిలవాలి

- స్వచ్ఛ సర్వేక్షన్‌లో సిరిసిల్ల మొదటి స్థానం సాధించాలి → 16
- కలెక్టర్ కృష్ణభాస్కర్
- మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో మానవహారం
- హాజరైన సినీ నటుడు సంపూర్ణేశ్‌బాబు

స్వచ్ఛ సర్వేక్షన్‌లో సిరిసిల్ల జిల్లాను దేశానికే ఆదర్శంగా నిలుపాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాకేంద్రంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థులతో చేపట్టిన మానవ హారం కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ బ్రాండ్ అంబాసిడర్, సినీ నటుడు సంపూర్ణేశ్ బాబుతో కలిసి హాజరయ్యారు. -సిరిసిల్ల టౌన్

▼ మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణభాస్కర్





చావే శరణ్యమా?

- ఉసురు తీస్తున్న కుటుంబ కలహాలు
- ఆందోళన రేకెత్తిస్తున్న బలవన్మరణాలు
- గడిచిన ఏడాదిలో జిల్లాలో 160 మంది మృతి
- కుటుంబ విభేధాలతో 17 మంది..
- ఆత్మహత్యలు పరిష్కారం కావంటున్న మానసిక నిపుణులు

కుటుంబ కలహాలు ఉసురు తీస్తున్నాయి. ఆస్తి పంపకాలు, విభేదాలు, అనుమానాలతో కుటుంబాల్లో అలజడి సృష్టిస్తున్నాయి. ఇటీవల జిల్లాలో పెరుగుతున్న ఆత్మహత్యలు కలకలం రేపుతుండగా, వీటిలో చాలావరకు ఇంట్లో గొడవలే కారణాలవుతున్నాయి. గడిచిన ఏడాదిలో 160 మందికిపైగా బలవన్మరణానికి పాల్పడగా, ఇందులో 17 మంది కుటుంబ సమస్యలతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తుండగా, సమస్యలకు చావే పరిష్కారం కాదని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. -సిరిసిల్ల క్రైం

→ 15

టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గా శ్రీధర్



శ్రీధర్

సిరిసిల్ల రూరల్: తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్‌గా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ ప్రభుత్వపాఠశాలలో పనిచేస్తున్న తాళ్లపల్లి శ్రీధర్ నియాకమయ్యారు. ఈ మేరకు బుధవారం జరిగిన వార్షిక సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు బి.కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయని దర్శిని సంపాదకులు కే.వేణుగోపాల్ లు హాజరయ్యారు. ఈసమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ గా శ్రీధర్‌ను నియమించారు.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శు లు దోర్నాల భూపాల్‌రెడ్డి, మొగిలి లక్ష్మణ్‌లకు సభ్యులకు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీధర్‌ను సభ్యులు అభినందించారు.

మానసిక వికలాంగుల పునరావస కేంద్ర నిర్వహణ భేష్

-డీఆర్‌డీవో పీడీ రవీందర్



దివ్యాంగులతో డీఆర్‌డీవో పీడీ రవీందర్

సిరిసిల్ల రూరల్: వికలాంగుల పునరాస కేంద్ర నిర్వహణ బాగుందంటూ డీఆర్‌డీవో పీడీ రవీందర్ ప్రశంసించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈమేరకు బుధవారం డీఆర్‌డీవో పీడీ రవీందర్ సందర్శించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని, ప్రత్యేకంగా కేక్ ఏర్పాటు చేసి వారితోనే కట్ చేయించారు. అనంతరం కేక్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. కేంద్రంలో గోడ గడియారంతోపాటు నీటి బాటిళ్లు అందజేశారు. శాశ్వత భవనం కోసం కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపిస్తామని వె ల్లడించారు. ఆయన వెంట డీపీఎంలు సుధారా ణి, రవికుమార్,నర్సయ్య, పీసీ తిరుపతి, ఏపీఎం పవన్‌కుమార్,అరుణ, రేవతి, నిర్వహకురాలు శైలజ, మహిళలు ఉన్నారు.

'కస్తూర్బా'లో ఇంటర్ విద్య

▪ విద్యాలయాల అప్‌గ్రేడేషన్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తేతెలంగాణ: పేద విద్యార్థులకు ఉన్నత విద్యనందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కేజీ టూ పీజీ అమలుకు శ్రీకారం చుట్టింది. బడుల బలోపేతానికి మార్పులు తీసుకువస్తూ వడివడిగా అడుగులు వేస్తున్నది. బాలికల సంరక్షణ, వారి ఉన్నత చదువులపై దృష్టి సారించింది. ప్రస్థుతం పదో తరగతి వరకు ఉన్న కస్తూర్బా పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ ప్రవేశ పెట్టాలని తీసుకున్న నిర్ణయంతో విద్యార్థినుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

గ్రామీణ ప్రాంతాల్లోని పేద బాలికలంతా మధ్యలోనే చదువును మానేస్తున్నారు. ఇలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2005లో దేశ వ్యాప్తంగా కస్తూర్బా విద్యాలయాలను నెలకొల్పింది. తల్లి, తండ్రిలేని అనాథలు, బడి బయట ఉన్న బాలికలు, డ్రాప్ అవుట్స్ ఉన్న వారంతా ఈ విద్యాలయంలో చేరేందుకు అర్హులని నిబంధనలు పెట్టింది. వీరు లేని పక్షంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బాలికలు ఇందులో చదువుకుంటున్నారు. ఇందులో 11,12 తరగతులు లేకపోవడంతో ఆర్థిక భారంతో పదితోనే చదువు మానేస్తున్నారు. విద్యతోనే సమాజంలో మార్పు చేకూరుతుందని భావించిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కేజీ టూ పీజీ వరకు నాణ్యమైన విద్య అందించేందుకు శ్రీకారం చుట్టింది. కార్పొరేట్ చదువులను అందుకోలేని ఎంతో మంది పేద విద్యార్థులకు ప్రభుత్వం కస్తూర్బా విద్యాలయాల ద్వారా చదువును అందిస్తున్నది. చదువుతో పాటు కడుపు నిండా భోజనం, 15 రకాల కాస్మోటిక్స్ వస్తువులను అందిస్తూ భరోసా కల్పిస్తున్నది. పదో తరగతికే పరిమితమైన కస్తూర్బాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయం తీసుకున్నది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో జిల్లాలోని కస్తూర్బాలో చదువుతున్న 235 మందికి ఇంటర్మీడియట్ విద్య అందనున్నది.

బాలికలకు సర్కారు చేయూత

కస్తూర్బా పాఠశాలలపై ఇటీవల అధికారులు నిర్వహించిన సర్వేలో ఆసక్తి కర విషయాలు వెలుగుచూశాయి. పదో తరగతి వరకు చదువుకున్న బాలికలంతా చదువు మానేసి ఇంటి పనులతో పాటు వివిధ వృత్తులలో చేరిపోతున్నారు. కారణం ఇంటర్ విద్యను అభ్యసించాలంటే ఆర్థిక ఇబ్బందులని తేలింది. కస్తూర్బా విద్యాలయాలలో ఉచిత విద్యతోపాటు భోజన వసతులు ఉన్నాయి. ఇవి వారికి అందడం లేనందున చదువు మానేసినట్లు సర్వేలో తేలింది. పేద బాలికలకు నాణ్యమైన విద్యనందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి మండలానికో విద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ఒక్కో విద్యాలయంలో 200 సీట్లు ఉండగా, కొన్నిచోట్ల 90 నుంచి 120 మధ్యన ఉన్నాయి. 14 విద్యాలయాల్లో 2800 సంఖ్య ఉండాలి ప్రస్థుతం 1,374 మాత్రమే ఉంది. చదువు మానేస్తున్న పేద బాలికలకు ఇంటర్ విద్యను కస్తూర్బాలో ప్రవేశపెట్టాలని అధికారులు పంపించిన నివేదికలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం స్పందించింది. వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్ విద్యను అమలు చేయాలని అధికారులను విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఆదేశించడంతో విద్యాశాఖాధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న బాలికలందరికీ బంగారు భవిత రాబోతోంది. పదో తరగతితోనే చదువు మానేస్తున్న బాలికలకు మంచిరోజులు వస్తున్నాయంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్‌తో పాటు ఆంగ్లమాధ్యమం కూడా ప్రవేశపెడుతున్నారు. జిల్లాలో 13 మండలాల్లో 14 పాఠశాలలున్నాయి. విద్యార్థులు 1,374 మంది ఉండగా బోయినిపల్లి మండలంలో 133, చందుర్తి 125, ఇల్లంతకుంట 114, గంభీరావుపేట 137, కోనరావుపేట 84, ముస్తాబాద్ 118, తంగళ్లపల్లి 149, వేములవాడ రూరల్ 134, వేములవాడ 51, ఎల్లారెడ్డిపేట 141, సిరిసిల్ల 53, రుద్రంగి 40, వీర్నపల్లి 55, ముస్తాబాద్ అర్బన్ 40 మంది విద్యార్థులున్నారు.

కస్తూర్బా విద్యార్థులకు జనవరి నుంచి చికెన్, మాంసహారం, నెయ్యి, కోడిగుడ్లతో నాణ్యమైన భోజనం పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నది. కడుపు నిండా భోజనం, కంటినిండా నిద్ర, ఉన్నత విద్యతో రాణించనున్నారు. ఇప్పటికే కస్తూర్బాలో చదువుతున్న విద్యార్థినులు చదువులో ముందంజలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. వచ్చే సంవత్సరం ఇంటర్ విద్యబోధనతో 235 మంది విద్యార్థినులకు ప్రయోజనం చేకూరనున్నది. ఇప్పటివరకు పదవ తరగతి వరకే ఉండడడంతో చాలా మంది ఉన్నత చదువులకు నోచుకోలేకపోయారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేద తరగతి విద్యార్థినులలో సంతోషం వ్యక్తమవుతున్నది.

మంచి నిర్ణయం



కస్తూర్బా విద్యాలయాలలో ఇంటర్ విద్యను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం చాలా మంచి ఆలోచన. పేద విద్యార్థులంతా ఆర్థిక పరిస్థితి లేక ఉన్నత చదువులకు దూరమైపోతున్నారు. అలాంటి వారంతా కస్తూర్బాలోనే చదువుతున్నారు. ప్రస్థుతం వీరందరికీ మెనూలో నాన్‌వెజ్‌తో మంచి పోషకాహారం అందిస్తున్నది. కాస్మోటిక్స్ కూడ భారీగా పెంచింది. ఇది పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వరం. దీని ద్వారా విద్యార్థుల సంఖ్య బాగా పెరిగే అవకాశం ఉంది.

-శ్యామల, ప్రిన్సిపాల్, తంగళ్లపల్లి

సంతోషంగా ఉంది



ఆరో తరగతి నుంచి ఇక్కడే చదువుకుంటున్నం. ఇంటర్ లేకపోవడంతో ఇక మా చదువులు అంతే అనుకున్నం. ప్రైవేటు కళాశాలల్లో చదివించే స్తోమత మా తల్లిదండ్రులకు లేదు. బడికి పంపకుండా ఇంటి పనుల్లో చేయమంటరని బాధపడుతున్న క్రమంలో ముఖ్య మంత్రి కేసీఆర్ ఇంటర్‌మీడియట్ ప్రవేశపెడుతున్నట్లు వచ్చిన వార్తలు చూసి చాలా సంతోషపడ్డం. ఆయనకు మేం రుణపడి ఉంటం.

- మమత, తెర్లుమద్ది కస్తూర్బా విద్యాలయం విద్యార్థిని

డాక్టర్‌ను కావాలని ఉంది



చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలన్న ఆశతో చదువుకుంటున్నా. పదో తరగతి పూర్తి చేసిన తరువాత ఇంటర్‌మీడియట్ కస్తూర్బాలో లేదని బెంగ పెట్టుకున్నా. మా ఇంట్లో ప్రైవేటు కళాశాలకు పంపమని ముందే చెప్పింండ్రు. ఇంటర్‌మీడియట్ వచ్చే సంవత్సరం నుంచి ప్రవేశపెడుతున్నట్లు సీఎం చెప్పడంతో కొండంత ఆశతో చదువుకుంటున్నా. ఉన్నత చదువులతో డాక్టర్ అయ్యి సేవలందిస్తా..

-నాగరాణీ, గొల్లపల్లి, ఎల్లారెడ్డిపేట మండలం

ఇంట్లో కన్నా బాగుంది



కస్తూర్బా విద్యాలయంలో నేను 5వ తరగతిలో చేరాను. ఇప్పుడు పదో తరగతి చదువుతున్నాను. సీఎం కేసీఆర్ దయవల్ల ఇక్కడ భోజనం, మౌలిక వసతులు చాలా బాగున్నాయి. కాస్మోటిక్స్ కిట్లు కూడా ఇస్తున్నరు. మార్చిలో పదో తరగతి పరీక్షలు రాసిన తరువాత ఇక చదువు మానేయడం ఒక్కటే మార్గమని ఆందోళన చెందుతున్నా. వచ్చే సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యాభోదన అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల సంతోషం కలిగింది. మాలాంటి పేదలకు కస్తూర్బా స్కూళ్లు ఓదేవాలయాలు.

- శిరీష, టెక్స్‌టైల్ పార్కు, ఇందిరానగర్

రుచికరమైన భోజనం



మాది మధ్య తరగతి కుటుంబం. మా తల్లిదండ్రులు కూలీనాలి చేస్తూ కుటుంభాన్ని పోషిస్తున్నారు. ఇప్పటివరకు పదో తరగతి కస్తూర్బాలోనే చదువుకుంటున్నాను. రుచికరమైన భోజనం, చికెన్, మాంసం పెడుతున్నారు. ఇది హాస్టల్ అన్న భావన లేకుండా ఇల్లులా ఉంటుంది. టీచర్లు మంచి స్నేహితులుగా ఉండి విద్యాబోధన అందిస్తున్నారు. వచ్చే సంవత్సరం ఇంటర్ మీడియట్ ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తరువాత పీజీ వరకు అప్‌గ్రేడ్ చేస్తుందని ఆశిస్తున్నా.

-శ్రియ, గన్నవోనిపల్లె, తంగళ్లపల్లి మండలం

రాజన్న ఆలయ సమాచారం



- రాజన్న ఆలయంలో గురువారం ఉదయం 3.45 నుంచి 4 గంటల వరకు మంగళవాయిద్యాలు.
- ఉదయం 4 నుంచి 4-30 గంటల వరకు సుప్రభాతసేవ.
- ఉదయం 4-30 నుంచి 5గంటలవరకు స్వామివారి దర్శనం
- ఉదయం 5 గంటలనుంచి 6 -30 వరకు అర్చకులతో ప్రాతఃకాలపూజ , భక్తులకు లఘు దర్శనం.
- ఉదయం 7-00 నుంచి 11.30 వరకు భక్తులకు స్వామివారి దర్శనం. భక్తులు గర్భగుడిలోఅభిషేకపూజలకు అవకాశం.
- ఉదయం 11-30నుంచి 12-15 గంటపాటు స్వామివారికి అన్నపూజ,మహానివేదన.
- మధ్యాహ్నం 12.15నుంచి 3 గంటలవరకు వరకు స్వామివారికి భక్తులు అన్నపూజ మొక్కులు నిర్వహించుకోవచ్చు.
- మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు భక్తులకు స్వామి వారి దర్శనం.
- సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 7గంటల వరకు స్వామివారికి ప్రదోషపూజ . లఘుదర్శనం .గర్భగుడి ప్రవేశంలేదు.
- రాత్రి 7 గంటల నుంచి రాత్రి 9 వరకు స్వామి వారి దర్శనం . భక్తులు గర్భగుడిలో ఆకుల పూజ మొక్కులు నిర్వహించుకోవచ్చు.
- రాత్రి 9 గంటల నుంచి రాత్రి 10 వరకు స్వామివారికి నిశి పూజ . స్వామివారికి లఘు దర్శనం .
- రాత్రి 10 నుంచి 10.30 వరకు స్వామివారికి పవళింపుసేవ ఉంటుంది. అనంతరం ఆలయం మూసివేత.

-వేములవాడ కల్చరల్

సినిమాలు

సిరిసిల్ల

నటరాజ్ డీలక్స్	హలో..
విమల్	ఎంసీఏ
శ్రీలక్ష్మి	2 కంట్రీస్

వేములవాడ

శ్రీరాజరాజేశ్వర	ఎంసీఏ
శివరామకృష్ణ	హలో..



ఫూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి


సిరిసిల్ల టౌన్ : మాట్లాడుతున్న డీఐఈఓ రాంచందర్


గంభీరావుపేట : చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న జడ్పీటీసీ


ముస్తాబాద్ : వేడుకల్లో పాల్గొన్న కార్మిక నాయకులు


సిరిసిల్లటౌన్ : పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు



కలెక్టరేట్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జేసీ యాస్మిన్ బాషా


సిరిసిల్ల టౌన్ : కేక్ కట్ చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు


ఎల్లారెడ్డిపేట: నివాళి అర్పిస్తున్న సర్పంచ్

- జేసీ యాస్మిన్ బాషా
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా సావిత్రిబాయి ఫూలే జయంతి
- పలువురు మహిళలకు సన్మానం

కలెక్టరేట్ : సావిత్రీబాయి పూలేను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జేసీ యాస్మిన్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాలులో సావిత్రీబాయి పూలే జయంతిని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జేసీ మాట్లాడుతూ 1848లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలని చెప్పారు. 40 మంది ఉత్తమ ఉపాధ్యాయినులను సన్మానించారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, మహిళా శిశు సంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజర్ గుగులోతు రేణ, ఆర్డీవో పాండురంగ, జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల దేవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరా భీకునాయక్, కరికె నరేందర్, గోక యాదగిరి, ప్యారం లక్ష్మీనారాయణ, లచ్చయ్య, రవి, ముఖేశ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పోరాడాలి

సిరిసిల్లటౌన్ : మహిళలపై జరుగుతున్న వివక్షను తొలగించేందుకు కలిసికట్టుగా పోరాటం చేయాలని జేసీ యాస్మిన్ బాషా పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ మహిళా ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ రాధాకిషన్, మున్సిపల్ అధ్యక్షురాలు సామల పావని, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి కంటె రాంచందర్ పేర్కొన్నారు. టీఆర్ఎస్ నేత బొడ్డు రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో మాట్లాడారు. వాసరవేని పర్శరాములు, సాంఘికసంక్షేమ అధికారి రాజేశ్వరి, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పర్శ హన్మాండ్లు సూచించారు. జిల్లా కేంద్రం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. పలువురు మహిళా ఉపాధ్యాయులు డీఈవోను సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్‌వి.పరబ్రహ్మమూర్తి, సూర్యకళ, నీరజ, రమాకుమాని, ఆరాధన, కృష్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూ జేఏసీ కార్యాలయంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. గుడిసె ప్రభాకర్, గుండ శ్యాం, గొల్లపల్లి దావీద్, సతీష్‌రెడ్డి, ఉదయ్, మహేశ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట : మహిళలకు ఆదర్శప్రాయురాలు సావిత్రీ బాయి అని జడ్పీటీసీ మల్లుగారి పద్మ కొనియాడారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సావిత్రీ బాయి జయంతికి జడ్పీటీసీ హాజరై మాట్లాడారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సావిత్రీ బాయి చిత్రపటానికి జడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నేతలు పూల మాలలు వేశారు. స్త్రీలకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని జడ్పీటీసీ పద్మ పేర్కొన్నారు. సర్పంచ్ పాపాగారి భూలక్ష్మి, ఉపసర్పంచ్ అక్కపల్లి బాలయ్య, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు మహబూబఅలీ, ఎంపీటీసీ లక్కిరెడ్డి కమలాకర్‌రెడి, నేతలు శంకర్, బాను, రాజనర్సు, శంకర్, చంద్రం, శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


వీర్నపల్లి : పూలమాల వేస్తున్న నాయకులు, విద్యార్థులు

ముస్తాబాద్: మండలంలో సావిత్రీబాయి జయంతిని వివిధ ఉద్యోగ సంఘాలు, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. పలు సంఘాల నాయకులు, చాకలి రమేశ్, చింతోజీ బాలయ్య, నల్ల బాబు, పిట్ల రం గయ్య, జీపీ కార్మిక నాయకులు రాములు, లక్ష్మణ్, రెణ, దుర్గవ్వ, పలువురు నివాళి అర్పించారు.

ఎల్లారెడ్డిపేట : సామాజిక ప్రేమస్వరూపిణి సావిత్రీబాయి పూలే అని తెలంగాణ వివేక రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసరవేణి పర్శరాములు అన్నారు. మండల కేంద్రంలో ఆమె జయంతిని పురస్కరించుకుని మాట్లాడారు. బండలింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ బాల్‌రాజ్ నర్సాగౌడ్ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ దడిగెల పర్శరాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేశం, ఉపాధ్యాయులు సంజీవ్, లింగాల రాజు, డీ.రమేశ్, పీ.రాజయ్య పాల్గొన్నారు.

వీర్నపల్లి : సావిత్రీ బాయి పూలే జయంతిని ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మల్లారపు అరుణ్‌కుమార్ మాట్లాడారు. నాయకులు ప్రశాంత్, రాజేందర్,రాకేశ్, చందు, నిఖిల్, శశి, సతీశ్, శిరీష, ప్రతిభ, మౌనిక, భవాని పాల్గొన్నారు.

సహకారం అభినందనీయం

- మున్సిపల్ అధ్యక్షురాలు సామల పావని

సిరిసిల్లటౌన్ : స్వయం ఉపాధి కల్పన కోసం మహిళలకు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణకు అందించిన బైర్డ్ సంస్థ సహకారం అభినందనీయమని మున్సిపల్ అధ్యక్షురాలు సామల పావని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సత్యసేవా మందిరంలో బ్యాంకర్ల గ్రామీణ–ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ(బైర్డ్) ఆధ్వర్యంలో 45రోజుల పాటు నిర్వహించిన మగ్గం వర్క్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ అధ్యక్షురాలు పావని హాజరై మాట్లాడారు. మహిళల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బ్యాంకుల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. బైర్డ్ డైరెక్టర్ ఎ.ఏసెపు, రవీందర్, సత్యసాయి రాష్ట్ర మహిళా కో ఆర్డినేటర్ సుధ, బ్రహ్మయ్య, రాంచందర్‌రావు, అ న్నల్‌దాస్ రాము, సంగీతం శ్రీనివాస్, కొత్వాల సతీష్, వందన, మణిత, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ అధ్యక్షురాలు సామల పావని


కవితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న కళ్యాణ్

ఎంపీ కవితకు జిల్లా కన్వీనర్ శుభాకాంక్షలు

సిరిసిల్లటౌన్ : తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎంపీ కల్వకుంట్ల కవితను బుధవారం జాగృతి విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ బియ్యాల కళ్యాణ్‌రావు హైదరాబాద్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

5న వేలం పాట

ఇల్లంతకుంట : మండలంలోని జంగంరెడ్డిపల్లి రామలింగేశ్వర ఆయల కల్యాణోత్సవంలో భాగంగా 5న లడ్డు, పులిహోర, కొబ్బరికాయల వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 5న వేలంలో పాల్గొనాలని కోరారు.

బాధ్యతలు పెరుగుతాయి

సిరిసిల్ల క్రైం : పదోన్నతులతో బాధ్యతలు పెరుగుతాయని ఎస్పీ విశ్వజిత్ కాంపాటి పేర్కొన్నారు. ఏఎస్ఐలుగా పదోన్నతులు పొందిన హెడ్‌కానిస్టేబుళ్లు బుధవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతి చిహ్నాలు ధరింపజేశారు. వారిని ప్రత్యేకంగా అభినందించా రు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. వీరిలో ఖాజా జమీలుద్దీన్, సయ్యద్ పాషా, వీరయ్య, నజీముద్దీన్, ప్రమీలు ఉన్నారు.

పదోన్నతులతో బదిలీలు..

జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న పలువురి హెడ్‌కా నిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతులతోపాటు బదిలీలు చేశారు.వీరిలో ఇల్లంతకుంట హెడ్ కానిస్టేబుల్ ఖాజ జములుద్దీన్ ఎఎస్ఐగా సిద్దిపేటకు, డీసీఆర్‌బిలోని హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ పాషను ఏఎస్ఐగా సిరిసిల్ల పట్టణానికి, సీసీఎస్ లోని జీ.వీరయ్యను వేములవాడ రూరల్ స్టేషన్‌కు, ఎల్లారెడ్డిపేట స్టేషన్‌లోని ఎండీ.నజీమొద్దీన్‌ను వీర్నపల్లికి, కోనరావుపేటలోని ప్రమీలకు అదే స్టేషన్‌లో పదోన్నతితో బదిలీ కావడం గమనార్హం.


పదోన్నతులు పొందిన హెడ్ కానిస్టేబుల్‌లతో ఎస్పీ విశ్వజిత్ కాంపాటి

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order. A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C
8-B 9-D 10-E 11-A 12-C 13-A
14-B 15-D 16-C 17-A 18-B 19-D
20-D 21-A 22-C 23-B 24-D 25-D
26-E 27-A 28-C 29-D 30-A 31-E
32-D 33-A 34-A 35-B 36-D 37-E
38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

The new director of SFIO is ?

Current Affairs

1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver



For All Competitive exams

c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

మార్మోగిన శివనామ స్మరణం



ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు



శివదీక్షాపరులకు హారతి ఇస్తున్న గురుస్వామి తమ్మల భీమన్న

- మండల దీక్ష తీసుకున్న 200 మంది శివస్వాములు
- ప్రత్యేక పూజలు

వేములవాడ కల్చరల్ : వేములవాడ రాజన్న క్షేత్రం బుధవారం దీక్షల సందర్భంగా శివనామస్మరణతో మార్మోగింది. వేకువజామున 5 గంటలప్రాంతంలో దాదాపు 200 మంది శివదీక్షాపరులు ఆలయ కళాభవన్‌లో గురుస్వాములు వాసాల మర్రి గోపి, తమ్మల భీమన్న (సంతోష్)ఆధ్వర్యంలో మండలదీక్షను తీసుకున్నారు. మొదట ఆలయ ప్రధాన అర్చకుడు ఈశ్వరగారి సురేశ్, నందగిరి శంకరయ్య, భాను ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివదీక్షాపరులందరికీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి మాలలను ఆలయ అర్చకులు శివదీక్షాపరులకు ధరింప చేసి వారిని మండల దీక్షలకు సంసిద్ధులను చేశారు. దీక్ష 41 రోజులు ఉంటుందని, దీక్షాసమయంలో శివస్వాములు ఎంతో పవిత్రతతో నియమావళిని పాటించాలని సూచించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్న ఆలయంలో శివదీక్షతీసుకోసుకోవడం ఇక్కడ అనాదిగా వస్తున్న ఆచారం. ఇందులో భాగంగానే బుధవారం ఈ దీక్షలు తీసుకున్నట్లు శివదీక్షాపరులైన భక్తులు పేర్కొన్నారు. ఈ శివదీక్షలలో అర్ధమండల దీక్షకూడా ఉంటుందని, జనవరి 22వ తేదీ వసంతపంచమిన కూడా ఈ దీక్షను తీసుకోవచ్చని తెలిపారు. ఎవరైనా దీక్షాపరులు దీక్ష తీసుకోవాలనుకుంటే వసంతపంచమి రోజు చివరి రోజని, ఆ రోజు ఉదయం రాజన్న ఆలయ కళాభవన్‌లో శివదీక్షతీసుకోవచ్చని గురుస్వాములు వాసాల మర్రి గోపి, తమ్మల భీమన్న సూచించారు.

రాజన్న సేవలో మాజీమంత్రి బస్వరాజుసారయ్య

వేములవాడ రాజన్నను మాజీ మంత్రి బస్వరాజు సారయ్య కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నాగిరెడ్డిమండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

వారి వెంట ఆలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, వరి నర్సయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ గుండి మూర్తి, తదితరులు ఉన్నారు.



స్వామివారి ప్రసాదాన్ని అందజేస్తున్న అర్చకులు

కేంద్రం నిర్వహణ భేష్

- శాశ్వత భవనానికి కలెక్టర్ ప్రతిపాదనలు
- డీఆర్‌డీఓ పీడీ రవీందర్
- తంగళ్లపల్లిలో పునరావాస కేంద్రం సందర్శన



వికలాంగుల పునరావస కేంద్రంలో కేక్ కట్ చేసి, చిన్నారి దివ్యాంగుడికి కేక్ తినిపిస్తున్న డీఆర్‌డీవో పీడీ రవీందర్

సిరిసిల్ల రూరల్ : వికలాంగుల పునరావస కేంద్రం నిర్వహణ బాగుందంటూ డీఆర్‌డీవో పీడీ రవీందర్ ప్రశంసించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం నాలుగేళ్ల క్రితం విభిన్న ప్రతిభావంతులు పునరావ కేంద్రం పేరిట ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బుధవారం డీఆర్‌డీవో పీడీ రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం పురస్కరించుకోని, ప్రత్యేకంగా కేక్ ఏర్పాటు చేసి వారితోనే కట్ చేయించారు. అనంతరం కేక్, స్వీట్లు పంపిణీ చేశారు. కేంద్రంలో గోడ గడియారంతోపాటు నీటి బాటిళ్లు అందజేశారు. వీటితోపాటు చెప్పులు, ఆట వస్తువులు అందజేయాలని ఆదేశించారు. మరిన్ని కావాలసిన మెరుగైన వసుతుల కల్పిస్తామని చెప్పారు. శాశ్వత భవనం కోసం కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపిస్తామని వెల్లడించారు. ఆయన వెంట డీపీఎంలు సుధారాణి, రవికుమార్,నర్సయ్య, పీసీ తిరుపతి, ఎపియం పవన్‌కుమార్, అరుణ, రేవతి, నిర్వహకురాలు శైలజతోపాటు మహిళలు ఉన్నారు.

మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

రామగుండంరూరల్: రామగుండం పట్టణంలోని రామశక్తి క్రీడామైదానంలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళాఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరుగనున్న తెలంగాణ ఫుట్‌బాల్ చాంపియన్ షీప్ పోటీలకు కరీంనగర్ మహిళా ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందులపోచం, సెక్రటరీ డబ్లు గణపతి, వైఎస్‌ప్రెసిడెంట్ నాయుడు, కోశాధికారి సామల సత్యనారాయణ, జడ్పీటీసీ కందులసంధ్యారాణి, సభ్యులు బి.శ్రీనివాస్, నర్సింగ్, శివ, వసీం అలీ, అన్వేష్, చాంద్‌పాషా, పీఈటీ నక్క శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.



మహిళా సీనియర్ మీట్ ప్రారంభిస్తున్న జడ్పీటీసీ కందుల సంధ్యారాణి

టీఎస్ ఐపార్డ్ లో

సర్పంచ్‌లకు శిక్షణ

సిరిసిల్ల రూరల్ : హైదరాబాద్‌లోని రాష్ట్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కార్యాయలంలో సర్పంచులకు బుధవారం ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. జిల్లా నుంచి తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల, గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట సర్పంచులకు ఆహ్వానం లభించింది. బుధవారం సర్పంచ్ మాట్ల మధు హాజరయ్యారు.

శిక్షణలో నీటి వినియోగం, పారిశుధ్య లోపం నివారణ, న్యూట్రేషన్, డిజిటల్ సేవలు, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై ప్రొజెక్టర్‌తో అవగాహన కల్పించారని మధు పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- గ్రామజ్యోతి కమిటీ శిక్షణాధికారి తిరుపతి



రాళ్ల పేటలో గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ ఇస్తున్న తిరుపతి

సిరిసిల్ల రూరల్ : గ్రామాల అభివృద్ధిలో గ్రామజ్యోతి కమిటీలు భాగస్వాములు కావాలని మం డల సాక్షర భారత్ కో ఆర్డినేటర్, శిక్షణాధికారి లిం గంపల్లి తిరుపతి పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం రాళ్లపేటలో బుధవారం గ్రామజ్యోతి కమిటీలకు సర్పంచ్ తీగల దుర్గయ్యగౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి ప్రణాళికలు, స్వచ్ఛతపై చర్యలు, నీరు, విద్యుత్ వినియోగం, పారిశుధ్యలోపం నివారణ, మరుగుదొడ్ల వినియోగం, ఆరోగ్యంపై తీసుకునే జాగ్రత్తలతో పాటు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. పలు విషయాలపై చర్చించారు. సమావేశంలో సర్పంచ్ తీగల దుర్గయ్య, బాపురెడ్డి, మల్లేశం, వార్డు సభ్యులు,అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

'సీపీఎస్‌ను రద్దుచేయాలి'



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల వనరుల కేంద్రం ఆవరణలో మండల విద్యాధికారి మంకురాజయ్యతో కల్సి క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి సర్వీస్‌రూల్స్‌ను అమలు చేస్తూ, పండిత, పీఈటీ పదోన్నతి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బీ. మధుసూదన్, జీ.క్రిష్ణహరి, వీర్నపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జీ.రాజేశ్, యూ. మధుసూధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పీ. శంకర్ సంఘం నేతలు అంజన్‌రెడ్డి, భగవాన్, శివప్రసాద్, రాజు, బాలాజీ, బాలకిషన్, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

'గోదావరి' ఆవిష్కరించిన సంపూర్ణేశ్‌బాబు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సినీనటుడు సంపూర్ణేశ్‌బాబు

సిరిసిల్లటౌన్ : గోదావరి పాలిమర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం జిల్లా కేంద్రంలో సినీనటుడు సంపూర్ణేశ్‌బాబు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ ఎలక్ట్రికల్స్ నిర్వాహకుడు చింతోజు భాస్కర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా లక్ష పుష్పార్చన..

ఉత్సవ మూర్తుల ప్రత్యేక అలంకరణ

కోరుట్ల టౌన్:
పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో బాగం గా మంగళవారం రాత్రి పూలంగి సేవా లక్ష పుష్పార్చన కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకుడు లక్ష్మీ నరిసింహచారి నేతృత్వంలో స్వామివారి ఉత్సవమూర్తులను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపించారు.
అనంత రం వేంకటేశ్వర భజన మండలి సభ్యులతో గాత్ర కచేరి చేశారు.
ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షుడు ఏ కిరణ్, ధర్మకర్తలు రమేశ్, గోపాల్, శ్రీపతి, ఏ వెంకటేశ్వర్లు, బీ సుకన్య, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.



స్వామి వారికి లక్ష పుష్పార్చన చేస్తున్న అర్చకులు

ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

వేములవాడ కల్చరల్: సద్గురు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను వేములవాడ రాజన్న ఆలయంలో ఈ నెల 6 నుంచి 10వ తేదీ బుధవారం వరకు ఘనంగా నిర్వహిస్తామని రాజన్న ఆలయ ఈవో దూస రాజేశ్వర్ వెల్లడించారు. 6న శనివారం ఉదయం 5 గంటల 45 నిమిషములకు స్వస్తి పుణ్యాహవాచనం, 7గంటల 25 నిమిషములకు నగర సంకీర్తన, 9గంటల 30 ని.కు జ్యోతి ప్రజ్వలన, వేదపఠనం, అనంతరం 10గంటలకు చౌటి లక్ష్మణ మూర్తితో త్యాగరాజస్వామివారి జీవిత విశేషాలు, 10-30కి శ్రీమతి కే.గీత, కే.నరహరి, శ్రీమతి బి.రేవతి, లత, పద్మలత,అనుపమ పంచరత్నగానం, మధ్యాహ్నం 2 గంటలకు హైద్రాబాద్ సంగీతకళ వారి భక్తిసంగీత విభావరి, 4 గంటలకు సిద్దిపేటకు చెందిన పవన్‌కుమార్ సంగీతవిభావరి, 5గంటలకు ఆల్ఇండియా రేడియో ఆర్టిస్ట్ శ్రీమతి డి.వర్ధినితో శాస్త్రీయసంగీత కచేరి,6గంటల 30నిమిషములకు నిజామాబాద్‌కు చెందిన జ్ఞానసరస్వతి ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలవారిచే భక్తిసంగీత విభావరి,7-30కు హైద్రాబాద్ రమణి సిద్ధి బృందం కూచిపూడి నృత్యప్రదర్శన, 8-30 ని.కు హైద్రాబాద్ మద్దాలి ఉషాగాయత్రి బృందం కూచిపూడి నృత్యప్రదర్శన, 10-30 ని.కు సుమిత్ర యూత్ అసోసియేషన్ మధిర వారి పాదుకాపట్టాభిషేకం పౌరాణిక నాటకప్రదర్శన, 7న 9 గంటలకు కరీంనగర్‌కు చెందిన సుద్దపల్లి లలిత, శ్రీకుమారి భక్తిసంగీతవిభావరి, 10 గంటలకు వేదవ్యాస శ్రీరాంభట్టార్ భాగవతార్‌హరికథాకాలక్షేపం, 12 గంటలకు హైద్రాబాద్‌కు చెందిన ఉమాపతి పవన్ భక్తిసంగీతం, మధ్యాహ్నం 2 గంటలకు వేములవాడకు చెందిన శివసాయికృష్ణభజన మండలి నామ సంకీర్తన, 3 గంటలకు అనిత బృందం భక్తిసంగీతం, 4 గంటలకు హైద్రాబాద్‌కు చెందిన మధుబాబు భక్తిసంగీతవిభావరి, సాయంత్రం 5 గంటలకు వరంగల్‌కు చెందిన కుమారి మంగళంపల్లి అబిజ్ఞ శాస్త్రీయభక్తివిభావరి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. 6 గంటలకు ఢిల్లీ విద్యాపీఠం ప్రొఫెసర్ డాక్టర్ మణికంఠన్ శాస్త్రీయ సంగీత కచేరి, 7-30 కి హైద్రాబాద్‌కు చెందిన డి.శ్రీనివాస్ వీణాసోలో కచేరి,8-30 కి వరంగల్‌కు చెందిన బి.సుధీర్‌రావ్ కూచిపూడి నృత్యప్రదర్శన,9-30కి హైద్రాబాద్‌కు చెందిన భక్తరామదాసు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల వారి కూచిపూడి నృత్యప్రదర్శన, రాత్రి 10 గంటలకు ఆదిలాబాద్‌కు చెందిన ప్రతాప వేదజ్ఞ నృత్యమాల అకాడమి వారి కూచిపూడి నృత్యప్రదర్శన, 10-30కి మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్ర వారి ఉషాపరిణయం పౌరాణిక నాటక ప్రదర్శన ఉందని పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న జగిత్యాల కలెక్టర్, సబ్ కలెక్టర్



పూజలు చేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్

కోరుట్ల పట్టణంలోని రవీంద్రరోడ్‌లోని మేడిపల్లి తహసీల్దార్ ఎన్ వెంకటేశ్వర్ స్వగృహంలో అయ్యప్ప మహా పడిపూజ బుధవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు పీ రాంశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కాగా, కలెక్టర్ శరత్, సబ్‌కలెక్టర్ ముషారఫ్ ఆలీ ఫారుఖీ పడిపూజలో పాల్గొన్నారు. అనంతరం దీక్షాపరులు కలెక్టర్, సబ్‌కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు.

-కోరుట

ఒక్కటైన ప్రేమ జంట

ఇల్లంతకుంట : మండలంలోని జంగంరెడ్డి పల్లి గ్రామంలోని రామలింగేశ్వర ఆలయం లో బుధవారం ఇద్దరు ప్రేమికులకు కొంత మంది పెద్దలు పెళ్లి చేసి వారిని ఆశీర్వదించా రు. మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన ఒడ్డెర కులానికి చెందిన అల్లెపు హారిక, కొమ్మరాజుల అనీల్ ప్రేమికుల ఇరువురి తల్లిదండ్రులు వారి ప్రేమను అంగీకరించక పోవడంతో గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గొల్ల మాల్లారెడ్డి, మీసరగండ్ల అనీల్ కుమార్, పసుల వెంకటి, బండారి నా రాయణ, పసుల బాలు, కొమురయ్య, బాలసాని తిరుపతి వారికి పెళ్లి జరిపించారు.

సమస్యలు పరిష్కరించాలి

గంభీరావుపేట: మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో రిలే దీక్షను బీజేపీ నేతలు చేపట్టారు. ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగ సమస్యను త్వరగా పరిష్కరించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డమీది ప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రావణ్‌యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు దేవసాని కృష్ణ, నేతలు పత్తి స్వామి, లక్ష్మన్, అర్జున్‌రెడ్డి, మహేశ్‌యాదవ్ తదితర దీక్షలో ఉన్నారు.

ఉద్యోగాలు కల్పించాలి

ముస్తాబాద్: నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం దీక్ష చేశారు. రాజీవ్ చౌక్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేర్గు హన్మంతగౌడ్ దీక్షను ప్రారంభించారు. ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు కోరారు. మండల వైస్ ఎంపీపీ చిట్నేన్ని శ్రీనివాస్‌రావు, జిల్లా అధ్యక్షుడు వంశీగౌడ్, మల్లారం సంతోష్‌రావు, బాధ నరేష్, సుధాకర్‌రెడ్డి, స్వామి గోపాల్, బీజేవైఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు



అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు







కరీంనగర్ నగర ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం నగరపాలక సంస్థ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నది. ఇందులో భాగంగా నగరంలోని అన్ని పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నది. మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు చేయనుండగా అంబేద్కర్ స్టేడియంలో త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. - కార్పొరేషన్, నమస్తే తెలంగాణ

- మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు
- పైలెట్ ప్రాజెక్టుగా అంబేద్కర్ స్టేడియం
- ఇప్పటికే వచ్చిన పరికరాలు
- త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు



నగరంలో ఉదయం పూట వాకింగ్, జాగింగ్‌కు వచ్చే ప్రాంతాలను గుర్తించి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని గత నెలలో నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ బల్దియా అధికారులకు సూచించారు. ఈ మేరకు వారు ఆయా ప్రాంతాల్లో మొదటి విడతలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. వీటి వల్ల నగర ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించినట్లవుతుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ జిమ్‌లలో శారీరకంగా చేపట్టే ఎక్సర్‌సైజులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ వస్తువులను ఎవరైనా వినియోగించుకునేందుకు వీలుంటుంది.

మొదట పది ప్రాంతాల్లో..

ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసేందుకు మొదటి విడతగా నగరంలోని 10 పార్కు స్థలాలు ఏంపిక చేశారు. ఇందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ఇప్పటికే పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మేయర్ వెల్లడించారు. వీటి వినియోగంపై స్థానికుల అభిప్రాయం మేరకు మిగిలిన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతగా ఎస్ఆర్ఆర్ కళాశాల, కశ్మీర్‌గడ్డ, హౌసింగ్‌బోర్డుకాలనీ, అలకాపురికాలనీ, విద్యానగర్, జ్యోతినగర్ ప్రాంతాల్లో సుమారు రూ.5.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు.

సాధారణ ప్రజలకు అందుబాటులో..

ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు జిమ్‌లకు వెళ్లే స్థోమత లేని వారికి ఈ ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వీటి వల్ల యువతతో పాటు పెద్దలు కూడా సాధారణ ఎక్సర్‌సైజులు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. వాకింగ్, జాగింగ్ చేసే ప్రాంతాల్లో వీటి కోసం కొంత స్థలం కేటాయించుకొని ఏర్పాటు చేయనున్నారు. అయితే వీటి పర్యవేక్షణపై దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా జిమ్ పరికరాలు కూడా అందరూ వినియోగించుకునే ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

మంచి అవకాశం



ప్రభుత్వ స్థలాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగపడతాయి. వేల రూపాయలు వెచ్చించి జిమ్‌లకు వెళ్లలేని వారికి ఒక మంచి అవకాశం. భారీ పరికరాలు ఏర్పాటు చేయకున్నా సాధారణంగా వినియోగించుకునే వాటిని ఏర్పాటు చేయడం వల్ల శారీరకంగా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. - ప్రవీణ్

పర్యవేక్షణ ఉండాలి



పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం. అయితే వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సామగ్రి చెడిపోకుండా చూసుకోవడం, ఎవరూ ఎత్తుకెళ్లకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలి. ఓపెన్ జిమ్‌లు సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. - రామారావు

యువతకు ఎంతో ఉపయోగం



ఈ ఓపెన్ జిమ్‌లు పేద, సాధారణ యువతకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. శారీరకంగా బలంగా ఉండేందకు ఉపయోగపడతాయి. అన్ని పార్కుల్లో కూడా ఏర్పాటు చేయడంతో పాటు ఆయా కాలనీ వాసుల అభిప్రాయాలు తీసుకొని వారి అవసరాల మేరకు ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. - నారాయణరెడ్డి

శరవేగంగా.. 'టీఎస్‌టీపీపీ'

- దూకుడు పెంచిన ఎన్టీపీసీ
- షెడ్యూల్ ప్రకారం పనులు, ఇప్పటికే 30శాతం పూర్తి
- నిర్మాణంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం
- రక్షణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం
- తాజాగా 'బాయిలర్ ఎరక్షన్' ప్రారంభం
- 2019 అక్టోబర్‌నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యం

రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ కోసం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు' నిర్మాణ వేగం పుంజుకుంది. రూ.10,598.98కోట్ల భారీ వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రాన్ని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సందర్శించడం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇప్పటికే 30శాతం పనులు చకచకా పూర్తికాగా, తాజాగా బాయిలర్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టును వీలైనంత పూర్తిచేయడమే లక్ష్యంగా నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూనే, ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నది. - జ్యోతినగర్



ప్రాజెక్టు మ్యాపును పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

జ్యోతినగర్: రామగుండం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం' పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇది పూర్తయితే ఇప్పటికే 2600 మెగావాట్ల విద్యుదుత్పత్తితో దక్షిణభారత వెలుగుల దివ్వెగా కాంతులీనుతున్న సంస్థ ఖ్యాతి మరింత పెరుగనున్నది. ఈ క్రమంలో 2019 అక్టోబర్ నాటికి ఉత్పత్తి దశలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీపీసీ ముందుకుసాగుతున్నది. నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ షెడ్యూల్ ప్రకారం పనులు చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం 2016 జనవరి 29 జీరో తేదీగా మొదలుకాగా, ఇప్పటివరకు 30శాతం మేర పూర్తయింది. ఆయా విభాగాల్లో సివిల్ పనులు చివరి దశకు చేరుకోగా, ప్రస్తుతం ప్రధాన పనులు మొదలయ్యాయి. ఇటీవల జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా ఈ ప్రాజెక్టును సందర్శించడంతో మరింత వేగవంతమయ్యాయి. ప్రధానమైన టర్బన్ జనరేటర్, స్టీమ్ జనరేటర్ నిర్మాణ పనులు అవార్డు పొందిన బీహెచ్ఈఎల్, అల్‌స్టోం కంపెనీలు ఫౌండేషన్‌లో ఇప్పటికే కాంక్రీట్ పనులు పూర్తిచేశాయి.

బాయిలర్ పనులకు శ్రీకారం..

నేలబారు పునాది, పిల్లర్లు తదితర పనులు పూర్తికావడంతో రెండు యూనిట్లకు సంబంధించిన బాయిలర్లు నెలకొల్పేందుకు ఎన్టీపీసీ అధికారులు ఇటీవల భూమి పూజ చేశారు. ఇప్పటికే టర్బన్ జనరేటర్‌కు స్ప్రింగ్‌లను అమర్చిన అధికారులు మరో పక్క ఐడీ ఫ్యాన్ నిర్మాణం, ఈఎస్‌పీ ఎరక్షన్, బాయిలర్ కాంక్రీట్ పనులు పూర్తి కావడంతో ప్రధాన బాయిలర్ నెలకొల్పే పనులకు శ్రీకారం చుట్టారు. మరో పక్క బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంటు(బీఓపీ)తోపాటు మూడో దశ పనులు సీహెచ్‌పీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు(డబ్ల్యూటీపీ), డీఎం ప్లాంటుతో పాటు తదితర పనులను టాటా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వేగంగా చేస్తున్నది. ఈ క్రమంలో కీలక స్టీమ్ జనరేటర్ బాయిలర్ నెలకొల్పేందుకు చేపట్టిన పనులను ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబే ఇటీవల ప్రారంభించారు.

ప్రాజెక్టు మైలు రాయి

ఆంధ్రప్రదేశ్ చట్టం ప్రకారం తెలంగాణకు కేటాయించిన 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఫేస్-1 కింద 1600 మెగావాట్ల యూనిట్ల నిర్మాణానికి 2015, మే23న అభిప్రాయ సేకరణ జరిగింది. ఇక్కడ విద్యుదుత్పత్తికి కావాల్సిన బొగ్గు దిగుమతి కోసం ఒడిషాలోని మందాకిని'బి' కోల్ మైన్ నుంచి 2015 సెప్టెంబర్‌లో అనుమతి వచ్చింది. ఇక అదే ఏడాది అక్టోబర్‌లో ప్రాజెక్టుకు కావాల్సిన నీటిని స్థానిక ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తరలించేందుకు ఒప్పందం జరిగింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి 2016, జనవరి18న తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థతో ఒప్పందం కుదిరింది. నిర్మాణానికి 2016 జనవరి 20న పర్యావరణ అనుమతులు రాగా, అదే ఏడాది అదే నెల 29 జీరో తేదీగా ఎన్టీపీసీ అధికారులు నిర్ణయించారు. ఇక చివరగా 2016 అక్టోబర్7న ప్రధాని మోదీ హైదరాబాద్ నుంచి రిమోట్ ద్వారా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

పనులను వేగవంతంగా చేస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యం అదే సమయంలో భద్రతా నియమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు ప్రాజెక్టులోని ఒక్కో పని ప్రాంతంలో ఒక సేఫ్టీ ఆఫీసర్ చొప్పున ఆయా ప్రాంతాల్లో రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే, కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల నుంచి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. రక్షణ నియమాలు పాటించాలని సూచిస్తూ ప్రతి రోజూ తెలంగాణ సైట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని సురక్ష కేంద్రంలో ప్రాజెక్టు ఏజెన్సీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తూ, హెల్మెట్, బూట్లు, చేతి బ్లౌజ్‌లు, మాస్కులు అందజేసి విధులకు పంపుతున్నారు.



పూర్తయిన ఐడీ ఫ్యాన్ సివిల్ పనులు



స్టీమ్ జనరేటర్(బయిలర్) పస్ట్ కాలమ్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ ఈడీ పూజలు

కూరగాయలు C/O తిమ్మాపూర్



ఫెన్సింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న బీర



డ్రిప్ ద్వారా సాగవుతున్న మిర్చి

- కొత్త పద్ధతులతో లాభాల బాట
- సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు
- ఆదర్శంగా నిలుస్తున్న రైతులు

తీరొక్క కూరగాయల పంటలకు కేరాఫ్‌గా నిలుస్తున్నది తిమ్మాపూర్ గ్రామం. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ.. సరి కొత్త పద్ధతులతో సాగు చేస్తూ.. సేంద్రియ ఎరువులు వాడుతూ.. అధిక దిగుబడులు సాధిస్తున్నారు ఈ గ్రామ రైతులు. - తిమ్మాపూర్ రూరల్



మార్కెట్‌కు తరలించడానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు

సాగవుతున్న దొండ



మారుతున్న కాలానికనుగుణంగా వ్యవసాయంలో సాగు విధానాన్ని మార్చుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు తిమ్మాపూర్ గ్రామ రైతులు. మెట్ట ప్రాంతం కావడంతో నీటి వృథా కాకుండా డ్రిప్‌తో పాటూ మల్చింగ్ విధానంలో సేంద్రియ ఎరువులు వాడుతూ కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. పెన్సింగ్ విధానంలో తీగ జాతులు వేస్తున్నారు. సాంప్రదాయ పంటలకు ఎకరాకు వాడే నీటిని డ్రిప్ ద్వారా నాలుగెకరాల్లో కూరగాయలు పండించవచ్చని చెబుతున్నారు.

ఒక్కో రైతు.. ఒక శాస్త్రవేత్త

గ్రామంలోని రైతులు కూరగాయల పంటలపై పూర్తి అనుభవం సాధించారు. పంటకు ఏదైనా వ్యాధి సోకినపుడు ఆ వైరస్ గురించి క్షుణ్ణంగా పరిశీలన చేస్తారు. ఏ మందులను పిచికారి చేస్తే నయమవుతాయో, పం టల దిగుబడి ఎలా పెరుగుతుందో? అనే అంశాలు వారికి వారే పరిశోధ న చేసుకుంటూ శాస్త్రవేత్తలుగా మారుతున్నారు. కూరగాయలు ఏ సమయంలో పండిస్తే మార్కెట్లో వాటికి డిమాండ్ ఉంటుందో? అవగాహన కలిగి ఉంటారు. పురుగుల మందులు కాకుండా వారు స్వయంగా తయా రు చేసుకున్న మందులను పిచికారి చేసుకుంటూ పంటలను సంరక్షించుకుంటున్నారు. మందులకు ఎక్కువ పెట్టుబడులు కాకుండా ఉండడంతో పాటూ భూమిని కాలుష్యం, రసాయనాల భారి నుంచి రక్షించుకుంటున్నారు.

350 ఎకరాల్లో సాగు

తిమ్మాపూర్‌లో 350 ఎకరాల్లో రైతులు కూరగాయలు పండిస్తున్నారు. ఎక్కువగా టమాట, మిర్చి, క్యాబేజీ, వంకాయ, బబ్బెర, తీగజాతులైన బీర, దొండ, సోర, కాకర సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.20వేల వరకు పెట్టుబడి పెడుతూ, వ్యవసాయ, ఉద్యనవన శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తున్నారు. సాగులో మెలకువలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పండించిన కూరగాయలను కరీంనగర్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

పట్టభద్రులే..రైతులు

మండలంలో కూరగాయల సాగు చేసేవారు అధికంగా పట్టభద్రులైన యువకులే. ఉన్నత చదువులకు వెళ్తూనే ఖాళీ సమయాలల్లో తమ పొలాల్లో పనులను చేసుకుంటున్నారు. సాంప్రదాయంగా వస్తున్న కూరగాయల పంటలను చూస్తూ పెరిగి, ఇప్పుడు సరికొత్త సాంకేతిక పద్ధతులతో సాగు చేస్తున్నారు.

కూలీలకు చేతినిండా పని

చాలా గ్రామాల్లో కేవలం వరి నాట్లు, కలుపులున్నప్పుడే కూలీలకు పని ఉంటుంది. మిగిలిన రోజుల్లో ఇతర గ్రామాలకు వలస వెళ్లడం లేదా ప్రభుత్వం కల్పించే ఉపాధి పనికి వెళ్లడం కనిపిస్తుంది. కానీ తిమ్మాపూర్‌లో మాత్రం అందుకు భిన్నంగా కూలీలకు ఏడాదిపాటూ పని దొరుకుతుంది. అందరూ ఎక్కువగా కూరగాయ పంటలే సాగు చేస్తుండడంతో మొక్కలు నాటిన నాటి నుంచి కాత అయిపోయే దాక ఏదో ఒక విధంగా పని దొరుకుతుంది. ఇతర గ్రామాల నుంచి కూడా అప్పుడప్పుడు కూలీలు వస్తుంటారు. కూరగాయలను తరలించడానికి ఆటోలు, ట్రాలీల నిర్వాహకులకు గిరాకీ లభిస్తుంది.



బీర తోటను పరిశీలిస్తున్న రైతులు



డ్రిప్ ద్వారా సాగు చేస్తున్న టమాట

చాలా కాలం నుంచి సాగుచేస్తున్నా



నేను నాకున్న భూమిలో చాలా కాలం నుంచి కూరగాయలు సాగుచేస్తున్నా. ఏ కాలంలో ఏ పంట వేయాలో?, ఏ కూరగాయలు వేస్తే మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందో? ముందే ఊహించి ప్రణాళిక ప్రకారం వేస్తున్నా. దీంతో చాలా వరకు నష్టపోయే పరిస్థితి ఉండదు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులపై అందరమూ దృష్టి సారిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా సాగు చేస్తే కూరగాయలలో మంచి లాభాలు పొందవచ్చు. - మాదన కొమురయ్య, రైతు

డ్రిప్‌పై జీఎస్టీ ఎత్తివేయాలి



నేను డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం వేటలో పడకుండా కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నా. అయితే డ్రిప్, ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ పన్ను విధిస్తుండడంతో రైతులు అధిక భారం మోయాల్సి వస్తున్నది. దీంతో మాలాంటి సాధరణ రైతులు పెట్టుబడి పెట్టలేక వెనకంజ వేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం పన్నును చెల్లిస్తున్నా ఇంకా 13 శాతం రైతే భరించాల్సి వస్తుంది. వీటిపై జీఎస్టీ ఎత్తి వేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. -బొర్ర అనిల్, రైతు

కొత్త పద్ధతుల్లో సాగుచేస్తున్నా



మాకున్న భూమిలో చాలా రోజులుగా కూరగాయల పంటలు సాగు చేస్తున్నా. సాంప్రదాయ పంటల కంటే కూరగాయలు పండిస్తే ఎక్కువగా లాభాలు పొందవచ్చు. వంకాయ, టమాట, క్యాబేజీ పంటలు ఎక్కువగా సాగు చేస్తాం. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు మెరుగవుతున్నాం. -వేల్పుల శ్రీనివాస్, స్థానిక రైతు

సేంద్రియ ఎరువులనే వాడుతాం



నేను నాలుగెకరాల్లో కూరగాయలే సాగు చేస్తాను. స్వయంగా తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులనే పంటలకు వాడుతాం. ఏవైనా వైరస్‌లు సోకితే చుట్టు పక్కల రైతులతో చర్చించుకుంటూ వ్యాధులకు ఎలాంటి మందులు పిచికారి చేయాలో తెలుసుకుంటాం. ఏ యే సమయాల్లో ఏ పంటలను వేయాలో ముందే ప్రణాళిక తయారు చేసుకుంటాం. - దుండె రాయమల్లు

పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు



అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు

కరీంనగర్ నగర ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం నగరపాలక సంస్థ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నది. ఇందులో భాగంగా నగరంలోని అన్ని పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నది. మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు చేయనుండగా అంబేద్కర్ స్టేడియంలో త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. - కార్పొరేషన్, నమస్తే తెలంగాణ





- మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు
- పైలెట్ ప్రాజెక్టుగా అంబేద్కర్ స్టేడియం
- ఇప్పటికే వచ్చిన పరికరాలు
- త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు



నగరంలో ఉదయం పూట వాకింగ్, జాగింగ్‌కు వచ్చే ప్రాంతాలను గుర్తించి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని గత నెలలో నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ బల్దియా అధికారులకు సూచించారు. ఈ మేరకు వారు ఆయా ప్రాంతాల్లో మొదటి విడతలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. వీటి వల్ల నగర ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించినట్లవుతుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ జిమ్‌లలో శారీరకంగా చేపట్టే ఎక్సర్‌సైజులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ వస్తువులను ఎవరైనా వినియోగించుకునేందుకు వీలుంటుంది.

మొదట పది ప్రాంతాల్లో..

ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసేందుకు మొదటి విడతగా నగరంలోని 10 పార్కు స్థలాలు ఏంపిక చేశారు. ఇందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ఇప్పటికే పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మేయర్ వెల్లడించారు. వీటి వినియోగంపై స్థానికుల అభిప్రాయం మేరకు మిగిలిన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతగా ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల, కశ్మీర్‌గడ్డ, హౌసింగ్‌బోర్డుకాలనీ, అలకాపురికాలనీ, విద్యానగర్, జ్యోతినగర్ ప్రాంతాల్లో సుమారు రూ.5.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు.

సాధారణ ప్రజలకు అందుబాటులో..

ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు జిమ్‌లకు వెళ్లే స్థోమత లేని వారికి ఈ ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వీటి వల్ల యువతతో పాటు పెద్దలు కూడా సాధారణ ఎక్సర్‌సైజులు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. వాకింగ్, జాగింగ్ చేసే ప్రాంతాల్లో వీటి కోసం కొంత స్థలం కేటాయించుకొని ఏర్పాటు చేయనున్నారు. అయితే వీటి పర్యవేక్షణపై దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా జిమ్ పరికరాలు కూడా అందరూ వినియోగించుకునే ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.



మంచి అవకాశం



ప్రభుత్వ స్థలాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగపడతాయి. వేల రూపాయలు వెచ్చించి జిమ్‌లకు వెళ్లలేని వారికి ఒక మంచి అవకాశం. భారీ పరికరాలు ఏర్పాటు చేయకున్నా సాధారణంగా వినియోగించుకునే వాటిని ఏర్పాటు చేయడం వల్ల శారీరకంగా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. - ప్రవీణ్

పర్యవేక్షణ ఉండాలి



పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం. అయితే వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సామగ్రి చెడిపోకుండా చూసుకోవడం, ఎవరూ ఎత్తుకెళ్లకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలి. ఓపెన్ జిమ్‌లు సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. - రామారావు

యువతకు ఎంతో ఉపయోగం



ఈ ఓపెన్ జిమ్‌లు పేద, సాధారణ యువతకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. శారీరకంగా బలంగా ఉండేందకు ఉపయోగపడతాయి. అన్ని పార్కుల్లో కూడా ఏర్పాటు చేయడంతో పాటు ఆయా కాలనీ వాసుల అభిప్రాయాలు తీసుకొని వారి అవసరాల మేరకు ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. - నారాయణరెడ్డి

శరవేగంగా.. 'టీఎస్‌టీపీపీ'

- దూకుడు పెంచిన ఎన్టీపీసీ
- షెడ్యూల్ ప్రకారం పనులు, ఇప్పటికే 30శాతం పూర్తి
- నిర్మాణంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం
- రక్షణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం
- తాజాగా 'బాయిలర్ ఎరక్షన్' ప్రారంభం
- 2019 అక్టోబర్‌నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యం

రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ కోసం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు' నిర్మాణ వేగం పుంజుకుంది. రూ.10,598.98కోట్ల భారీ వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రాన్ని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సందర్శించడం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇప్పటికే 30శాతం పనులు చకచకా పూర్తికాగా, తాజాగా బాయిలర్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టును వీలైనంత పూర్తిచేయడమే లక్ష్యంగా నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూనే, ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నది. - జ్యోతినగర్



ప్రాజెక్టు మ్యాపును పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

జ్యోతినగర్: రామగుండం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం' పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇది పూర్తయితే ఇప్పటికే 2600 మెగావాట్ల విద్యుదుత్పత్తితో దక్షిణభారత వెలుగుల దివ్వెగా కాంతులీనుతున్న సంస్థ ఖ్యాతి మరింత పెరుగనున్నది. ఈ క్రమంలో 2019 అక్టోబర్ నాటికి ఉత్పత్తి దశలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీపీసీ ముందుకుసాగుతున్నది. నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ షెడ్యూల్ ప్రకారం పనులు చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం 2016 జనవరి 29 జీరో తేదీగా మొదలుకాగా, ఇప్పటివరకు 30శాతం మేర పూర్తయింది. ఆయా విభాగాల్లో సివిల్ పనులు చివరి దశకు చేరుకోగా, ప్రస్తుతం ప్రధాన పనులు మొదలయ్యాయి. ఇటీవల జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా ఈ ప్రాజెక్టును సందర్శించడంతో మరింత వేగవంతమయ్యాయి. ప్రధానమైన టర్బన్ జనరేటర్, స్టీమ్ జనరేటర్ నిర్మాణ పనులు అవార్డు పొందిన బీహెచ్‌ఈఎల్, అల్‌స్టోం కంపెనీలు ఫౌండేషన్‌లో ఇప్పటికే కాంక్రీట్ పనులు పూర్తిచేశాయి.

బాయిలర్ పనులకు శ్రీకారం..

నేలబారు పునాది, పిల్లర్లు తదితర పనులు పూర్తికావడంతో రెండు యూనిట్లకు సంబంధించిన బాయిలర్లు నెలకొల్పేందుకు ఎన్టీపీసీ అధికారులు ఇటీవల భూమి పూజ చేశారు. ఇప్పటికే టర్బన్ జనరేటర్‌కు స్ప్రింగ్‌లను అమర్చిన అధికారులు మరో పక్క ఐడీ ఫ్యాన్ నిర్మాణం, ఈఎస్‌పీ ఎరక్షన్, బాయిలర్ కాంక్రీట్ పనులు పూర్తి కావడంతో ప్రధాన బాయిలర్ నెలకొల్పే పనులకు శ్రీకారం చుట్టారు. మరో పక్క బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంటు(బీఓపీ)తోపాటు మూడో దశ పనులు సీహెచ్‌పీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు(డబ్ల్యూటీపీ), డీఎం ప్లాంటుతో పాటు తదితర పనులను టాటా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వేగంగా చేస్తున్నది. ఈ క్రమంలో కీలక స్టీమ్ జనరేటర్ బాయిలర్ నెలకొల్పేందుకు చేపట్టిన పనులను ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబే ఇటీవల ప్రారంభించారు.

ప్రాజెక్టు మైలు రాయి

ఆంధ్రప్రదేశ్ చట్టం ప్రకారం తెలంగాణకు కేటాయించిన 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఫేస్-1 కింద 1600 మెగావాట్ల యూనిట్ల నిర్మాణానికి 2015, మే23న అభిప్రాయ సేకరణ జరిగింది. ఇక్కడ విద్యుదుత్పత్తికి కావాల్సిన బొగ్గు దిగుమతి కోసం ఒడిషాలోని మందాకిని'బి' కోల్ మైన్ నుంచి 2015 సెప్టెంబర్‌లో అనుమతి వచ్చింది. ఇక అదే ఏడాది అక్టోబర్‌లో ప్రాజెక్టుకు కావాల్సిన నీటిని స్థానిక ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తరలించేందుకు ఒప్పందం జరిగింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి 2016, జనవరి18న తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థతో ఒప్పందం కుదిరింది. నిర్మాణానికి 2016 జనవరి 20న పర్యావరణ అనుమతులు రాగా, అదే ఏడాది అదే నెల 29 జీరో తేదీగా ఎన్టీపీసీ అధికారులు నిర్ణయించారు. ఇక చివరగా 2016 అక్టోబర్7న ప్రధాని మోదీ హైదరాబాద్ నుంచి రిమోట్ ద్వారా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

పనులను వేగవంతంగా చేస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యం అదే సమయంలో భద్రతా నియమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు ప్రాజెక్టులోని ఒక్కో పని ప్రాంతంలో ఒక సేఫ్టీ ఆఫీసర్ చొప్పున ఆయా ప్రాంతాల్లో రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే, కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల నుంచి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. రక్షణ నియమాలు పాటించాలని సూచిస్తూ ప్రతి రోజూ తెలంగాణ సైట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని సురక్ష కేంద్రంలో ప్రాజెక్టు ఏజెన్సీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తూ, హెల్మెట్, బూట్లు, చేతి గ్లౌజ్‌లు, మాస్క్‌లు అందజేసి విధులకు పంపుతున్నారు.



పూర్తయిన ఐడీ ఫ్యాన్ సివిల్ పనులు



స్టీమ్ జనరేటర్(బాయిలర్) వద్ద కాలమ్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ ఈడీ పూజలు



ఫెన్సింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న బీర



డ్రిప్ ద్వారా సాగవుతున్న మిర్చి

కూరగాయలు c/o తిమ్మాపూర్

- కొత్త పద్ధతులతో లాభాల బాట
- సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు
- ఆదర్శంగా నిలుస్తున్న రైతులు

తీరొక్క కూరగాయల పంటలకు కేరాఫ్‌గా నిలుస్తున్నది తిమ్మాపూర్ గ్రామం. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ.. సరి కొత్త పద్ధతులతో సాగు చేస్తూ.. సేంద్రియ ఎరువులు వాడుతూ.. అధిక దిగుబడులు సాధిస్తున్నారు ఈ గ్రామ రైతులు. - తిమ్మాపూర్ రూరల్



మార్కెట్‌కు తరలించడానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు

సాగవుతున్న దొండ



మారుతున్న కాలానికనుగుణంగా వ్యవసాయంలో సాగు విధానాన్ని మార్చుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు తిమ్మాపూర్ గ్రామ రైతులు. మెట్ట ప్రాంతం కావడంతో నీటి వృథా కాకుండా డ్రిప్‌తో పాటూ మల్చింగ్ విధానంలో సేంద్రియ ఎరువులు వాడుతూ కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. పెన్సింగ్ విధానంలో తీగ జాతులు వేస్తున్నారు. సాంప్రదాయ పంటలకు ఎకరాకు వాడే నీటిని డ్రిప్ ద్వారా నాలుగెకరాల్లో కూరగాయలు పండించవచ్చని చెబుతున్నారు.

ఒక్కో రైతు.. ఒక శాస్త్రవేత్త

గ్రామంలోని రైతులు కూరగాయల పంటలపై పూర్తి అనుభవం సాధించారు. పంటకు ఏదైనా వ్యాధి సోకినపుడు ఆ వైరస్ గురించి క్షుణ్ణంగా పరిశీలన చేస్తారు. ఏ మందులను పిచికారి చేస్తే నయమవుతాయో, పం టల దిగుబడి ఎలా పెరుగుతుందో? అనే అంశాలు వారికి వారే పరిశోధ న చేసుకుంటూ శాస్త్రవేత్తలుగా మారుతున్నారు. కూరగాయలు ఏ సమయంలో పండిస్తే మార్కెట్లో వాటికి డిమాండ్ ఉంటుందో? అవగాహన కలిగి ఉంటారు. పురుగుల మందులు కాకుండా వారు స్వయంగా తయా రు చేసుకున్న మందులను పిచికారి చేసుకుంటూ పంటలను సంరక్షించుకుంటున్నారు. మందులకు ఎక్కువ పెట్టుబడులు కాకుండా ఉండడంతో పాటూ భూమిని కాలుష్యం, రసాయనాల భారి నుంచి రక్షించుకుంటున్నారు.

350 ఎకరాల్లో సాగు

తిమ్మాపూర్‌లో 350 ఎకరాల్లో రైతులు కూరగాయలు పండిస్తున్నారు. ఎక్కువగా టమాట, మిర్చి, క్యాబేజీ, వంకాయ, బబ్బెర, తీగజాతులైన బీర, దొండ, సోర, కాకర సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.20వేల వరకు పెట్టుబడి పెడుతూ, వ్యవసాయ, ఉద్యనవన శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తున్నారు. సాగులో మెలకువలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పండించిన కూరగాయలను కరీంనగర్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

పట్టభద్రులే..రైతులు

మండలంలో కూరగాయల సాగు చేసేవారు అధికంగా పట్టభద్రులైన యువకులే. ఉన్నత చదువులకు వెళ్తూనే ఖాళీ సమయాలల్లో తమ పొలాల్లో పనులను చేసుకుంటున్నారు. సాంప్రదాయంగా వస్తున్న కూరగాయల పంటలను చూస్తూ పెరిగి, ఇప్పుడు సరికొత్త సాంకేతిక పద్ధతులతో సాగు చేస్తున్నారు.

కూలీలకు చేతినిండా పని

చాలా గ్రామాల్లో కేవలం వరి నాట్లు, కలుపులున్నప్పుడే కూలీలకు పని ఉంటుంది. మిగిలిన రోజుల్లో ఇతర గ్రామాలకు వలస వెళ్లడం లేదా ప్రభుత్వం కల్పించే ఉపాధి పనికి వెళ్లడం కనిపిస్తుంది. కానీ తిమ్మాపూర్‌లో మాత్రం అందుకు భిన్నంగా కూలీలకు ఏడాదిపాటూ పని దొరుకుతుంది. అందరూ ఎక్కువగా కూరగాయ పంటలే సాగు చేస్తుండడంతో మొక్కలు నాటిన నాటి నుంచి కాత అయిపోయే దాక ఏదో ఒక విధంగా పని దొరుకుతుంది. ఇతర గ్రామాల నుంచి కూడా అప్పుడప్పుడు కూలీలు వస్తుంటారు. కూరగాయలను తరలించడానికి ఆటోలు, ట్రాలీల నిర్వాహకులకు గిరాకీ లభిస్తుంది.



బీర తోటను పరిశీలిస్తున్న రైతులు



డ్రిప్ ద్వారా సాగు చేస్తున్న టమాట

చాలా కాలం నుంచి సాగుచేస్తున్నా



నేను నాకున్న భూమిలో చాలా కాలం నుంచి కూరగాయలు సాగుచేస్తున్నా. ఏ కాలంలో ఏ పంట వేయాలో?, ఏ కూరగాయలు వేస్తే మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందో? ముందే ఊహించి ప్రణాళిక ప్రకారం వేస్తున్నా. దీంతో చాలా వరకు నష్టపోయే పరిస్థితి ఉండదు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులపై అందరమూ దృష్టి సారిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా సాగు చేస్తే కూరగాయలలో మంచి లాభాలు పొందవచ్చు. - మాదన కొమురయ్య, రైతు

డ్రిప్‌పై జీఎస్టీ ఎత్తివేయాలి



నేను డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం వేటలో పడకుండా కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నా. అయితే డ్రిప్, ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ పన్ను విధిస్తుండడంతో రైతులు అధిక భారం మోయాల్సి వస్తున్నది. దీంతో మాలాంటి సాధరణ రైతులు పెట్టుబడి పెట్టలేక వెనకంజ వేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం పన్నును చెల్లిస్తున్నా ఇంకా 13 శాతం రైతే భరించాల్సి వస్తుంది. వీటిపై జీఎస్టీ ఎత్తి వేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. -బొర్ర అనిల్, రైతు

కొత్త పద్ధతుల్లో సాగుచేస్తున్నా



మాకున్న భూమిలో చాలా రోజులుగా కూరగాయల పంటలు సాగు చేస్తున్నా. సాంప్రదాయ పంటల కంటే కూరగాయలు పండిస్తే ఎక్కువగా లాభాలు పొందవచ్చు. వంకాయ, టమాట, క్యాబేజీ పంటలు ఎక్కువగా సాగు చేస్తాం. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు మెరుగవుతున్నాం. -వేల్పుల శ్రీనివాస్, స్థానిక రైతు

సేంద్రియ ఎరువులనే వాడుతాం



నేను నాలుగెకరాల్లో కూరగాయలే సాగు చేస్తాను. స్వయంగా తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులనే పంటలకు వాడుతాం. ఏవైనా వైరస్‌లు సోకితే చుట్టు పక్కల రైతులతో చర్చించుకుంటూ వ్యాధులకు ఎలాంటి మందులు పిచికారి చేయాలో తెలుసుకుంటాం. ఏ యే సమయాల్లో ఏ పంటలను వేయాలో ముందే ప్రణాళిక తయారు చేసుకుంటాం. - దుండె రాయమల్లు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్

SVC దేవి - జనగాం

SVC రామకృష్ణ - షాద్‌నగర్

SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మి శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల– ములుగు
బాలాజీ– చేర్యాల్
వెంకటేశ్వర– ఏటూరునాగారం
సూర్యా కళామందిర్– నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా– కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కోస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్– సూర్యాపేట్
వెంకటేశ్వర – కోదాడ
వెంకటేశ్వర – పెబ్బేరు
తారసినిమా – మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల– భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం -రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్
11.00, 2.00, 6.00, 9.00

మెగా - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా
11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల
11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ
11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం
11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్
11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ
11.15, 2.15, 6.15, 9.15

సుష్మ - వనస్థలిపురం
11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి
11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్
11.00, 2.00, 6.00, 9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి
11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్
11.15, 2.15, 9.00PM

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00, 2.00, 6.00, 9.00

SV సినీపార్క్- పటాన్‌చెరు
11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్
11.00, 2.00, 6.00, 9.00

జగదాంబ - ఘట్‌కేసర్
11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్
11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం
11.00, 2.00, 6.00, 9.00

శివరంజని - ఇస్నాపూర్
11.00, 2.00, 6.00, 9.00

జ్యోతి - ఐడిఎ బొల్లారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - అలియాబాద్
11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి

సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

ఘనంగా స్వయం పరిపాలన

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి జయంతిని పురస్కరించు కుని పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా తోటి స్నేహితులకు వారు పాఠాలు బోధించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి చేసిన వివిధ కార్యక్రమాలపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిద్ధిరాములు, ఉపాధ్యాయ బృందం, విద్యాకమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యార్థులు

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

జగిత్యాల టౌన్ : రైతులకు 24 గంటల నిరం తర విద్యుత్తును అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ అర్ధరాత్రి వచ్చిపోయే విద్యుత్తు వల్ల రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారని, ఇప్పుడు నిరంతరం విద్యుత్తును అందించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఖాజాలియకత్ అలీ, సభ్యు లు బోనగిరి నారాయణ, బొడిగెల మహేందర్ రెడ్డి, గడ్డం రమణా రెడ్డి, పునుగోటి కమలాకర్ రావు, కచ్చు లత, వాడెం శంకర్, దేవరశెట్టి జనార్దన్, రంగు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ధామం పనులకు భూమిపూజ

మల్యాల (కొడిమ్యాల): కొడిమ్యాల మండలంలోని నమిలకొండలో వైకుంఠ ధామం పనులకు జడ్పీ సభ్యురాలు పునుగోటి ప్రశాంతి గ్రామ సర్పంచ్ పద్మ జతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం గ్రామసభను నిర్వహించారు. వాటరింగ్ డేను పురస్కరించుకొని జడ్పీ సభ్యురాలు పునుగోటి ప్రశాంతి రూ.7వేలు, గ్రామ సర్పంచ్ పద్మజ రూ.10వేలను హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షిం చేందుకు ట్రీగార్డుల ఏర్పాటుకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు, ఏతు రమేష్, నాయకులు శివప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న జడ్పీ సభ్యురాలు, సర్పంచ్

నేడు హైదరాబాద్‌లో టీఎన్జీవోల డైరీ ఆవిష్కరణ

జగిత్యాల లీగల్ : టీఎన్జీవోల నూతన సంవత్సర రాష్ట్ర డైరీ, క్యాలెండర్‌ను గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించనున్నట్లు టీ ఉద్యోగ ఐకాస జిల్లా గౌరవాధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు బోగ శశిధర్ తెలిపారు. బుధవారం జిల్లా టీఎన్జీవోల సంఘ భవన్‌లో వారు మాట్లాడుతూ గురువారం హైదరాబాద్‌లో నిర్వహించే టీఎన్జీవోల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రెండు బస్సులు గురువారం ఉదయం 8గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యం, ప్రభాకర్ రెడ్డి, శంషొద్దీన్, విజేందర్, నాగేందర్ రెడ్డి, ఎండి యాకూబ్, రమేశ్, మొండయ్య, రవీందర్, రాజన్న, సత్యనారాయణ, రాజేందర్ రావు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మల్యాల : చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు గాను గురువారం ఎమ్మెల్యే బొడిగె శోభ హాజరవుతున్నట్లు కొడిమ్యాల మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని రామకిష్టాపూర్, కొండాపూర్, తిరుమలాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్లకు భూమి పూజ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సహకార సంఘ సభ్యులు హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

అసమానతలను రూపుమాపాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

బోయినపల్లి: సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు యువత సిద్ధం కావాలని ఉమ్మడి జిల్లా జైలర్ రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిటిజన్ ఫోరం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాల్య వివాహాలను అడ్డుకునేందుకు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. యువత భాగస్వాములై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కృషి చేయాలన్నారు. మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. ఎస్ఐ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జైళ్ల శాఖ ఇటువంటి సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సిటిజన్ కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్టల రమేష్, మండల సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొనుకటి మధు, సభ్యులు కట్కూరి ఆంజనేయులు, సుధాకర్, ప్రవీణ్, భాస్కర్, అంజయ్య ఉన్నారు.

సామాజిక రుగ్మతలను నిర్మూలించాలి

రాయికల్ : గ్రామీణ ప్రాంతాల్లో నేటికి ఆచరిస్తున్న సామాజిక రుగ్మతలను నిర్మూలించే బాధ్యత యువకులపైన ఉందని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామాజీపేట్ గ్రామంలో జగిత్యాలకు చెందిన రామకృష్ణ డిగ్రీకళాశాల విద్యార్థుల చేత గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం చివరి రోజు బుధవా రం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, జగిత్యాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థిదశ నుంచే ఇలాంటి శిబిరాల్లో పాల్గొనడం వల్ల సమాజంపై అవగాహన కలుగుతోందని, తద్వారా నైతిక విలువలు పెంపుకునే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాసరి రవి, ఎంపీటీసీ బెజ్జెంకి మోహన్, ఎంఈవో శ్యాం సుందరచారి, యాద రామకృష్ణ, ఉపాధ్యాయులు దాసరి కృష్ణహరి, రాజరెడ్డి, ఏనుగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి

బోయినపల్లి: వెంకట్రావ్‌పల్లి రూసో బీఈడీ, ఎంబీఏ కళాశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి సేవలను కొనియాడారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ దేవేందర్‌రావు, అడ్మిన్ ఆఫీసర్ నవీన్‌రావు, అధ్యాపకులు రాజ్‌కుమార్, బాలయ్య, సురేశ్, రాము, సత్యం విజయ ఉన్నారు. అదే విధంగా బోయినపల్లి ఆదర్శ పాఠశాలలో సావిత్రీబాయి జయంతిని జరిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ట్రాలీ ఆటో ఢీకొని చిన్నారి మృతి

వెల్గటూర్ మండలం కొత్తపేటలో విషాదం

వెల్గటూర్ : ఆటో ఢీకొని రెండేళ్ల బాలుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపేటలో కొత్తపెల్లి విజయ్‌కుమార్ అనే వ్యక్తి కూలీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం తాను నివాసం ఉండే వీధికి జగిత్యాలకు చెందిన సిరిగిరి రాజు అనే వ్యాపారి ఓ ట్రాలీ ఆటోలో కుర్చీలు అమ్ముకుంటూ వచ్చాడు. తిరిగివెళ్లే ప్రయత్నంలో రాజు ట్రాలీ ఆటోను వెనకకు పోనిచ్చాడు. వెనక భాగంలో ఉన్న విజయ్‌కుమార్ కొడుకు నితిన్‌కు ట్రాలీ తాకడంతో కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో బాలుడి తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానిక యువకులు ధర్మారంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించిందని వెంటనే కరీంనగర్ తరలించాలని వైద్యులు సూచించడంతో అంబులెన్స్‌లో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యలోనే బాలుడు చనిపోయాడు. డ్రైవర్ రాజు ట్రాలీ ఆటోను నిర్లక్ష్యంగా నడిపడం వల్లే బాలుడి ప్రాణం పోయిందనీ, అతడిపై చర్యలు తీసుకోవాలని తండ్రి విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

లక్ష్య సాధనకు శ్రమించాలి

- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- 'గోరుముద్ద'ను సద్వినియోగం చేసుకోవాలి
- జడ్పీటీసీ పద్మ



గంభీరావుపేట : విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న జడ్పీటీసీ, నాయకులు

గంభీరావుపేట: విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలని జడ్పీటీసీ మల్లుగారి పద్మ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన గోరుముద్ద కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. పదో తరగతిలో జీపీఏ సాధించి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలన్న సంకల్పంతో గతేడాది నుంచి దాతల సహకారంతో అల్పాహారాన్ని అందించే కార్యక్రమం ప్రారంభించామన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని కృషి చేయాలన్నారు. చదువుతోనే తమకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాపాగారి భూలక్ష్మి, ఎంపీడీవో సురేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ అక్కపల్లి బాలయ్య, మండల విద్యాధికారి బంతిలాల్, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ అలీ, ఎంపీటీసీ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కాశీ రాములు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బోయినపల్లి : విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలని తహసీల్దార్ ధార ప్రసాద్ పేర్కొన్నారు. బోయినపల్లి జడ్పీ పాఠశాలలో బుధవారం 'గోరుముద్ద'ను స్థానిక సర్పంచ్ సహకారంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రవీందర్ మాట్లాడారు. ఈ ఏడాది వందశాతం ఉత్తీర్ణత సాధించాలనీ, ఉపాధ్యాయులు ఆ దిశగా కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంబ లక్ష్మీరాజంను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్టల రమేశ్, ఇన్‌చార్జి హెచ్ఎం వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులున్నారు.



బోయినపల్లి : మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాద్

పేదలకు అండగా ప్రభుత్వం



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న సర్పంచ్, నాయకులు

వీర్నపల్లి : పేదలకు అండగా సీఎం సహాయ నిధి అని సర్పంచ్ జోగుల సుదర్శన్ అన్నారు. బుధవారం మద్దిమల్ల గ్రామానికి చెందిన సందవేణి అంజయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.17500 ఆర్థిక సాయం చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందనీ, సద్వినియోగం చేసుకోవాలన్నారురర. అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఉపసర్పంచ్ రఫీ,నాయకులు ప్రతాప్‌రెడ్డి,రవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి రాష్ట్రస్థాయి అవార్డు

చందుర్తి : మండల కేంద్రానికి చెందిన మేడికాల అంజ య్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నాడు. సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని వరంగల్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రీబాయి పూలే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. ఉపాధ్యాయల వృత్తిలో అంజ య్య సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం ప్రకటించింది. కాగా అంజయ్యకు అవార్డు రావడం పట్ల ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, జడ్పీటీసీ అంబటి గంగాధర్, సెస్ డైరెక్టర్ అల్లాడి రమేశ్, మార్కెట్ చైర్మన్ దప్పుల అశోక్, సర్పంచ్ గొట్టె ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాం చందర్‌రావు హర్షం వ్యక్తం చేశారు.



అంజయ్యను సన్మానిస్తున్న నాయకులు

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

వేములవాడ, నమస్తేతెలంగాణ : జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే-143 లక్ష్యమని జిల్లా కన్వీనర్ రాచర్ల లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని భీమేశ్వర గెస్ట్ హౌస్‌లో జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో చేపట్టిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించిందన్నారు. సభ్యత్వాలను రెన్యువల్ చేయడంతో పాటు కొత్తగా పదిమందికి సభ్యత్వం అందజేశామన్నారు. అనంతరం సభ్యత్వ నమోదును ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బిజిగిరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంగోపాల్, లాయక్ పాషా, నాయకులు గోపాలకృష్ణ, వేములవాడ క్లబ్ కన్వీనర్ కనకా రెడ్డి, చందు, కట్టెకొల్ల రాంప్రసాద్, జర్నలిస్టులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీ నారాయణ

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎంపీపీ ఎల్లాని సుజాత
- శ్మశాన వాటిక నిర్మాణానికి భూమిపూజ

ఎల్లారెడ్డిపేట: గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఎల్లాని సుజాత అన్నారు. బుధవారం మండలంలోని నారాయణపూర్‌లో సర్పంచ్ బుర్క భాగ్యలక్ష్మితో కలిసి శ్మశాన వాటిక నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ. 10 లక్షలతో శ్మశాన వాటికను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతతో, చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్లాని మోహన్, సర్పంచ్ బుర్క భాగ్యలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యులు హసన్, ఉపసర్పంచ్ నలిమెల ప్రకాశ్, నేతలు మల్లారెడ్డి, రాంచందర్, నర్సింహారెడ్డి, ఏపీవో కొమురయ్య, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



శ్మశాన వాటిక నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ సుజాత, నాయకులు

ఏఎస్ఐగా పదోన్నతి

చందుర్తి : చందుర్తి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఖాజా మోయినోద్దీన్‌కు ఏఎస్‌గా పదోన్నతి పొందారు. చందుర్తి సర్కిల్ కార్యాలయంలో బుధవారం సీఐ విజయ్ కుమార్ పదోన్నతి పొందిన ఖాజాను అభినందించారు.

'భూ సార పరీక్షలు చేయించాలి'

గంభీరావుపేట: రైతులు భూ సార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నవీద్, మౌనిక తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం మట్టి నమూనా ఆధారంగా భూసార పరీక్షను చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి 300 మంది రైతుల వద్ద సేకరించిన మట్టి నమూనాలతో భూసార పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

వీర్నపల్లి : మండల కేంద్రంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం బుధవారం వైభవంగా సాగింది. స్వామివారిని రథంలో గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య రాములు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నీలం రాజేశ్, రఘుపతి,అయ్యప్ప మాల ధారులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



శోభాయాత్రలో అయ్యప్ప భక్తులు

గొలుసుకట్టు కాలువలను పునరుద్ధరించాలి

కోనరావుపేట: గొలుసుకట్టు కాలువలను పునరుద్ధరించాలని మాజీ జడ్పీటీసీ శ్రీ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బుచ్చిరెడ్డికి రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కపేట రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా మల్కపేట నుంచి నాంపెల్లి వరకు నూతనంగా కాలువలను నిర్మించవద్దని కోరారు. గతంలో పురాతన కాలువలు ఉన్న మల్కపేట పెద్ద చెరువు నుంచి కనగర్తి బూరుగు కాలువ వరకు, అక్కడి నుంచి నాగారం లక్ష్మణ్‌రావు కాలువ, పల్లిమక్త, సుద్దాల నుంచి నాంపెల్లి వరకు ఉన్న గొలుసుకట్టు కాలువలను పున:నిర్మాణం చేయాలన్నారు. కొత్త కాలువల ద్వారా చిన్న, సన్నకారు రైతులు భూములను కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం దృష్టిసారించి రైతులు నష్టపోకుండా సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయనవెంట ఆయాగ్రామాల రైతులు ఉన్నారు.

ఆదర్శప్రాయురాలు సావిత్రీ బాయి పూలే

- ఘనంగా జయంతి
- చిత్రపటానికి ఘన నివాళి
- సేవలను కొనియాడిన పలువురు నాయకులు

వేములవాడ, నమస్తే తెలంగాణ : పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళల అభ్యున్నతికి ఎనలేని సేవ చేసిన ఘనత సావిత్రీబాయి పూలేకే దక్కిందన్నారు. ప్రతి విద్యార్థిని సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం టీ మాస్ ఆధ్వర్యంలో ముక్తికాంత అశోక్, గుర్రం అశోక్, రాజు, పసుల మారుతి, అరవింద్, వేణు, తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా చైర్మన్ అక్కనపల్లి కరుణాకర్, నాయకులు సలీం, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, న్యాయవాదులు బొడ్డు ప్రశాంత్, గొంటి శంకర్, బొడ్డు నాగరాజు, సుంకపాక దేవరాజు, భాస్కర్, గుడిసె కరుణాకర్, తిరుపతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ : తెలంగాణ చౌక్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

వేములవాడ రూరల్ : మండలంలోని శాత్రాజుపల్లి, నూకలమర్రి, బాలరాజుపల్లి, అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. నూకలమర్రిలో సర్పంచ్ పిట్టల వెంకటేశ్ ఆధ్వర్యంలో జయంతిని జరుపుకోగా, అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో డీఎస్ఎఫ్ నాయకులు చిత్రపటానికి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ పెండ్యాల తిరుపతి, టీజీపీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, ప్రభాకర్, మనోజ్‌కుమార్, క్రాంతికుమార్, శ్రీనివాస్, మహేందర్, ప్రకాశ్, డీఎస్ఎఫ్ కళాశాల అధ్యక్షుడు అభిషేక్, రంజిత్, ప్రేమ్‌కుమార్, హిమ శ్రీ, అజక్షర, ప్రణయ్‌రెడ్డి, పెండ్యాల శంకర్, రవి, రాకేశ్, రాఘవులు, చారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని మార్కెట్ చైర్మన్ దప్పుల అశోక్ అన్నారు. బుధవారం మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్ర బాయి పూలే జయంతిని నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, లక్కె బాబు, నగురం శంకర్, లక్కె రాజు, లక్కె సుదర్శన్, మర్రి గౌరయ్య, చెప్యాల గణేశ్, గజ్జెల అశోక్, బడే అమర్, కొట్టె లింగయ్య, పత్తిపాక దేవరాజం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో..

చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రీ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్కూరి ముఖేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కోనరావుపేట : కోనరావుపేటతో పాటు సుద్దాల, మామిడిపల్లి, కొలనూర్, బావుసాయిపేట, కనగర్తి, పల్లిమక్త జిల్లా పరిషత్ , ప్రాథమిక పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రుద్రంగి ఏఎంసీ చైర్మన్ దప్పుల ఆశోక్, ప్రిన్సిపాల్ ప్రతాప్, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, దేవదాసు, రెడ్డి నాయక్, చార్వక సంఘం నాయకులు రాజిరెడ్డి, ఆశోక్, గణేశ్, ఎస్ఎంసీ చైర్మన్ ఎర్రవెల్లి విజయ్, టీమాస్ నాయకులు ఎల్లారెడ్డి, నాగరాజు, విమల, ఉపాధ్యాయులు అపర్ణ, భూదేవి, రాజు, మురళి పాల్గొన్నారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి : బోయినపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం సావిత్రీబాయి చిత్రపటానికి కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిణి వినోద, ఉపాధ్యాయ బృందం, స్వేరోస్ మండల శాఖ అధ్యక్షుడు బొడ్డు తిరుపతి, పెగ్గెర్ల మహేందర్, అక్కెనపల్లి బాబు, ఉపేందర్, అజయ్, సురేశ్, సుధాకర్, మాంకాలి తిరుపతి, రాజయ్య, శేఖర్, అనిల్, అంజయ్య, బాబు ఉన్నారు.

రుద్రంగి : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో బీఎస్పీ అధ్యక్షుడు దర్శనం గంగాధర్, కట్కూరి శంకర్, కట్కూరి రమేశ్, చిరంజీవి, అశోక్, అనిల్, లక్ష్మణ్, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.


వేములవాడ రూరల్ : శాత్రాజుపల్లిలో..


చందుర్తి : మల్యాలలో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న అశోక్


కోనరావుపేట : మామిడిపల్లిలో జయంతి వేడుకల్లో విద్యార్థులు


బోయినపల్లి : అంబేద్కర్ చౌరస్తా వద్ద..

విద్యార్థులు కష్టపడి చదవాలి

- డీఈవో రాధాకిషన్


'గోరుముద్ద'ను ప్రారంభిస్తున్న డీఈవో

వేములవాడ రూరల్ : విద్యార్థులు కష్టపడి చదవాలని డీఈవో రాధాకిషన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో 'గోరుముద్ద' ను డీఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. జిల్లా స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. 'గోరుముద్ద'కు సహాయం అందించిన దాతలను ఆయన అభినందించారు. తహసీల్దార్ మునీందర్, సర్పంచ్ జాగిరి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేశం, విద్యా కమిటీ చైర్మన్ సంజీవ్, మాజీ సర్పంచ్ కట్కం మల్లేశం, ఎస్ఎంసీ సభ్యులు శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

రుద్రవరంలో గోరుముద్ద కార్యక్రమాన్ని ఎస్ఎంసీ చైర్మన్ కట్ట శ్రీలత ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. 'గోరుముద్ద'కు సహాయమందించిన దాతలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రేణుక, ఎంపీటీసీ తునికి లక్ష్మి, ఉపసర్పంచ్ గాలిపెల్లి స్వామి, వైస్ చైర్మన్ కొండ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- నగర పంచాయతీ అధ్యక్షురాలు నామాల ఉమ

వేములవాడ, నమస్తే తెలంగాణ : పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని నగర పంచాయతీ అధ్యక్షురాలు నామాల ఉమ అన్నారు. పట్టణంలోని అపరిశుభ్రంగా ఉన్న అంబేద్కర్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, టీటీడీ ధర్మశాల వెనుక ప్రాంతాల్లోని చెత్తను తొలగించి స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో ముగ్గులు వేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాలనీలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అందమైన పట్టణంగా గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్డుమీద పడవేయకుండా పరిశుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ముగ్గులు వేసి అవగాహన కల్పించామన్నారు. ఇక్కడ నగర పంచాయతీ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఏఈ నర్సింహస్వామి, మెప్మా సీఎల్ఆర్పీ బాబాయ్, ఆర్పీలు సునీత, లక్ష్మి, మహేశ్వరి, పద్మ, జాహేద, హసీనా, సుష్మ, ఉమ, దివ్యావాణి, తదితరులున్నారు.


అంబేద్కర్ చౌరస్తాలో చెత్తను తొలగించి ముగ్గను వేసిన మహిళలు

'నిర్మాణ పనులను వేగవంతం చేయాలి'

కోనరావుపేట : శ్మశాన వాటిక నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని మంగళ్లపల్లి గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటిక పనులును వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్, ఏపీవో చంద్రయ్య, ఉన్నారు.

నేడు మండలానికి కలెక్టర్ రాక

బోయినపల్లి : నేడు మండలానికి కలెక్టర్ కృష్ణభాస్కర్ రానున్నట్లు ఎంపీపీ సత్తినేని మాధవ్ తెలిపారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణపై కలెక్టర్ సమీక్షిస్తారని తెలిపారు. హరితహారంలో మండలంలో 3 లక్షల 33 వేల19 మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కల సంరక్షణపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు ఉపాధిహామీ సిబ్బంది విధిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

ఇసుక క్వారీ పరిశీలన

వేములవాడ రూరల్ : మండలంలోని కొడుముంజలో ఇసుక క్వారీని జిల్లా మైనింగ్ ఏడీ సైదులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక క్వారీని తాత్కాలికంగా నిలుపుదల చేశామన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం క్వారీని పరిశీలించారు. ఆయన వెంట మైనింగ్ సిబ్బంది ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వేములవాడ రూరల్ : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని వేములవాడ రూరల్ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందనీ, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ ఆరిగెల వెంకటేశం, బీపీవో రవి, సతీశ్, అనిల్, ప్రణీత్, మధు తదితరులున్నారు.


యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేస్తున్న ఎస్ఐ రాజశేఖర్

చావే శరణ్యమా?

- ఉసురుతీస్తున్న కుటుంబ కలహాలు
- ఆందోళన రేకెత్తిస్తున్న బలవన్మరణాలు
- గడిచిన ఏడాదిలో జిల్లాలో 160 మంది మృతి
- 17 మందికిపైగా ఇంట్లో గొడవలతోనే
- ఆత్మహత్యలు పరిష్కారం కావంటున్న మానసిక నిపుణులు

సిరిసిల్ల క్రైం: కుటుంబ కలహాలు ఉసురుతీస్తున్నాయి. ఆస్తిపంపకాలు, విభేదాలు, అనుమానాలు కుటుంబాల్లో అలజడి సృష్టిస్తున్నాయి. ఇటీవల రాష్ట్రంలో వరుసగా కుటుంబం కలహాలతో ఆత్మహత్యలు కలకలం రేపుతున్నది. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో తల్లీకూతురు గుడ్ల విజయ, జ్యోతిల బలవన్మరణం కలవరపెడుతున్నది. గతేడాది 160 మందికి పైగా బలవన్మరణాలకు పాల్పడగా, వీటిలో 17 మంది కుటుంబంలోని సమస్యలతో ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. తమకు సావే శరణ్యమంటూ తనువు చాలిస్తున్నారు.


ఇటీవల ఆత్మహత్య చేసుకున్న తల్లీకూతుళ్లు విజయ, జ్యోతి

జిల్లాలో పెరుగుతున్న కేసులు..

జిల్లాలో కుటుంబకలహాలపై ఠాణాల్లో పరస్పర ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఈఏడాది వివిధ కారణాలతో 120కిపైగా ఠాణాల్లో కేసులు నమోదయ్యాయి. వీటిలో కుటుంబకలహాలు, ఆస్తి తగాదాలు, దంపతుల మధ్య విభేదాలు, వరకట్న వేధింపులతోపాటు తదితర సమస్యలపై ఠాణా మెట్లెక్కారు. ఇవికాకుండా పలువురు పరస్పర ఒప్పందంతో పెద్దల సమక్షంలో సమస్యలు పరిష్కారం చేసుకుంటున్నారు. ఇలా మానసికంగా కుంగిపోయి, తీవ్ర మనస్థాపంతో పలువురు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆస్తి తగదాలతోపాటు కుటుంబ సభ్యుల్లో విభేదాలు, వేధింపుల కారణంతోనే అఘాయిత్యాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తున్నది.

జిల్లాలో రెండు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ సర్కిల్ కార్యాలయాల్లో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారు. ఇవి జిల్లా ఏర్పాటు కాకముందు నుంచి ఏర్పాటు చేశారు. వీటిలో సీఐ, న్యాయవాది, లోక్ అదాలత్ సభ్యుడు, మహిళా సామాజిక వేత్త, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మెంబర్లుగా ఉంటూ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలతో ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే కౌన్సెలింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. వీటిలో వరకట్నం, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలపై ఫిర్యాదులను స్వీకరించి, కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించి, తర్వాత కేసు నమోదుకు సిఫార్సు చేసి, కోర్టులో తేల్చుకోవాలని సూచిస్తారు. జిల్లాలో ఇటీవలే 9వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం ఏర్పాటు కావడంతో సిరిసిల్లలోనే జిల్లా ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటు యోచనలో ఉన్నట్లు తెలిసింది.

సామరస్యంగా పరిష్కరించుకోవాలి

కుటుంబ సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ఆత్మస్థైర్యం కోల్పోవద్దు. సొంత భావాలు వీడి పలువురితో సమస్యను పంచుకోవాలి. చావే పరిష్కారం కాదు. పాజిటివ్‌గా ఆలోచించాలి. ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుందని నమ్మాలి. ఒత్తిడికి లోనైతే మానసిక నిపుణులను సంప్రదించాలి. సమస్య కోసం ప్రయత్నించాలి. డిప్రెషన్‌లో పడొద్దు.

-ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్

37 మందిపై అనర్హత వేటు

ఇల్లంతకుంట : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 37 మంది మూడేళ్ల వరకు ఎన్నికల్లో పాల్గొనకుండా ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చిందని ఎంపీడీవో సంధ్యారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల్లో ఎంపీటీసీలుగా పోటీ చేసి ఓటమి పాలైన 37 మంది తమ ఎన్నికల ఖర్చు వివరాలను ఇవ్వకపోవడంతో అనర్హత వేటు వేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ఇద్దరు యువకులకు కౌన్సెలింగ్

సిరిసిల్ల క్రైం: సిరిసిల్లలోని ఏరియా దవాఖానా సమీపంలో అడ్డాలు వేసి, దారిన వెళ్లే యువతులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్న ఇద్దరు యువకులను పోలీస్ షీటీం సభ్యులు పట్టుకున్నారు. సిరిసిల్ల మండలం పెద్దబోనాలకు చెందిన సదరు యువకులను ఠాణాకు తరలించి, షీటీం ఎస్ఐ మురళీ కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి ఇలాంటి ఆకతాయి చర్యలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


గంభీరావుపేట: మండల కేంద్రంలోని పశు వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని బుధవారం సర్పంచ్ పాపాగారి భూలక్ష్మి, సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్ ప్రారంభించారు. పశు వైద్యాధికారి సంతోషిణి ఆధ్వర్యంలో సిబ్బంది పశువులకు పరీక్షలు చేసి తరుచు వస్తున్న వ్యాధులను గుర్తించారు. వాతావరణ పరిస్థితులలో మార్పుతో గాలిలో కాలుష్యం ద్వారా పశువుల్లో ప్రబలుతున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. శిబిరంలో సుమారు 371 పశువులకు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌అలీ, ఎంపీటీసీ సభ్యుడు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి నుంచి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ జెడ్పీటీసీ శ్రీకుమార్, నిమ్మపల్లి ఉపసర్పంచ్ ప్రవీణ్ కోరారు. బుధవారం సిరిసిల్ల జిల్లా డిపో మేనేజర్ వెంకటరమణకు గ్రామ పంచాయతీ తీర్మాన పత్రాన్ని గ్రామస్థులతో కలిసి అందజేశారు. బస్సు సౌకర్యం కల్పిస్తే నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్, వెంకట్రావుపేట, కోనరావుపేట, నిజామాబాద్, తదితర 15 గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నిమ్మపల్లి గ్రామశాఖ అధ్యక్షులుడు శంకర్, లక్ష్మారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుపై దాడి ఘటనలో నిందితుల అరెస్టు

అబిడ్స్, నమస్తే తెలంగాణ: ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై దాడి చేసి టికెట్ డబ్బులను లాక్కుని పరారైన ముగ్గురిని అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి దోచుకున్న మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ జి భిక్షంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ గంగారాం, అదనపు ఇన్‌స్పెక్టర్ ఎన్ మోహన్‌రావులతో కలిసి వివరాలను వెల్లడించారు. వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గత నెల 28న తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి వేములవాడ వెళుతుంది. ఈ క్రమంలో బషీర్‌బాగ్‌లోని నిజాం పీజీ న్యాయ కళాశాల సమీపంలో మద్యం తాగి కారులో వెళుతున్న ముగ్గురు తమ వాహనానికి సైడ్ ఇవ్వలేదంటూ వాదనకు దిగారు. కారును బస్సుకు అడ్డంగా నిలిపి డ్రైవర్ జె రత్నాకర్‌రెడ్డిని చితకబాదారు. భయాందోళనకు గురైన డ్రైవర్ పరారయ్యాడు. కండక్టర్ జి రవీందర్‌ను కొట్టి అతని వద్ద ఉన్న రూ.9496 ను లాక్కుని పరారయ్యారు. అక్కడి నుంచి కారులో అబిడ్స్, మంగళ్‌హాట్, ఆసిఫ్‌నగర్, రాజేంద్రనగర్, బహదూర్‌పురా, హుమాయూన్‌నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తదితర పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తిరిగారు. ఆర్టీసీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబిడ్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని కెమెరాలను పరిశీలించగా జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 36లో కారు నెంబర్ (ఎపి26పి9359)గా గుర్తించారు. కారు నెంబర్ ఆధారంగా కారు యజమాని మహ్మద్ ఇలియాస్‌గా గుర్తించారు. ఇలియాస్‌ను వాకబు చేయగా తన కారును రాంకోఠి ప్రాంతానికి చెందిన మహ్మద్ సర్ఫరాజుద్దీన్ ఖాన్, మల్లెపల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ ముక్తదర్, సర్దార్‌బాగ్‌కు చెందిన షబ్బర్ హుస్సేన్ తీసుకుపోయినట్లు సమాచారమిచ్చారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్ట్ చేసి, నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు అబిడ్స్ పోలీసులు దాదాపు రెండు వందల సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారని ఏసీపీ జి భిక్షంరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న అబిడ్స్ ఏసీపీ భిక్షంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ గంగారాం




గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ


మేషం :ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.


వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.


మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.


కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.


సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్‌అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.



కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడులనుంచిఅనుకోనిలాభంవస్తుంది.


తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.


వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కార ణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.


ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్యపూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.


మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.


కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.


మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

'భూసేకరణను వేగవంతం చేయాలి'



చెరువు బండ్ ప్రాంతంలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో పాండురంగ

వేములవాడ, నమస్తేతెలంగాణ: గుడిచెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టే భూసేకరణ పనులను వేగవంతం చేయాలని సిరిసిల్ల ఆర్డీవో పాండురంగ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని భగవంతరావు నగర్ ప్రాంతంలో గల చెరువు ఎఫ్‌టీఎల్ భూములను ఆయన పరిశీలించారు. చెరువు శిఖం భూముల్లో 150ఫీట్లతో విఐపీ రహదారిలో గల సెల్‌టవర్ నుండి భగవంతరావునగర్ మీదుగా మత్తడి వరకు బండ్ నిర్మాణానికి భూసేకరణ చేస్తున్నామన్నారు. 28ఎకరాల స్థలం ఇందుకు అవసరం కాగా ఇందులో భూములు కోల్పోతున్న నిర్వాసితులు తమ వద్ద గల పత్రాలతో రావాలని కోరామన్నారు. మొదటి రోజున దాదాపు 15మంది యజమానులు రాగా గురువారం కూడా క్షేత్రస్థాయిలో సిబ్బంది పత్రాలను పరిశీలిస్తారన్నారు. వీలైనంత తొందరగా భూసేకరణ చేయాలని ఆదేశించారు. ఇక బండ్ నిర్మాణం తలపెట్టిన స్థలాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఆయన వెంట అర్బన్ తహసీల్దార్ నక్క శ్రీనివాస్, సర్వేయర్ సత్యనారాయణ, ఆర్ఐ లక్ష్మణ్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, వీఆర్వో సతీశ్‌లు ఉన్నారు.

భవిష్యత్ తరాలకు మార్గదర్శి సావిత్రీబాయి పూలే

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య
- జిల్లా కేంద్రంలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు
- పలువురు మహిళ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: భవిష్యత్ తరాలకు సావిత్రీబాయి పూలే మార్గదర్శి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు సిరిసిల్లలో బుధవారం ఘనంగా జరిగాయి. బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లమ్మల లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక రాజరాజేశ్వర స్వామి కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే లేకుంటే దేశంలో స్త్రీ విద్య సాధ్యమయ్యేది కాదన్నారు. 150 ఏళ్ల తర్వాత కూడా సావిత్రీబాయి పూలేను స్మరించుకుంటున్నామంటే అది మన అదృష్టమన్నారు. దేశంలోనే స్త్రీ విద్యకు శ్రీకారం చుట్టిన మొదటి ఉపాధ్యాయురాలిగా నిలిచారన్నారు. కులమతాలకతీతంగా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు బీసీ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, ఉపాధ్యాయ సంఘం నాయకులు, మహిళ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా నిలవాలి

- స్వచ్ఛ సర్వేక్షన్‌లో సిరిసిల్ల మొదటి స్థానం సాధించాలి
- కలెక్టర్ కృష్ణభాస్కర్ పిలుపు
- మున్సిపాల్టీ ఆధ్వర్యంలో విద్యార్థుల మానవహారం
- హాజరైన సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు



'స్వచ్ఛ' ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్, అధికారులు

సిరిసిల్లటౌన్: స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో సిరిసిల్ల దేశానికే ఆదర్శంగా నిలుపాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో మున్సిపాల్టీ ఆధ్వర్యంలో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ కృష్ణభాస్కర్, సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం, గత సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లోనూ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో స్థానం సాధించుకున్నామన్నారు. మంత్రి కేటీఆర్ ఆశయం మేరకు సిరిసిల్లను సుందరంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్మికక్షేత్రం సిరిసిల్లను స్వచ్ఛ పట్టణంగా నిలిపేందుకు మున్సిపల్ అధికారులు నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. దీనిలో భాగంగా సిరిసిల్ల-కామారెడ్డి, సిరిసిల్ల-సిద్దిపేట, కరీంనగర్‌కు వెళ్లు రహదారులను చెత్త రహిత రోడ్లుగా గుర్తిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకు చెత్తను అందించి సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను బాధ్యతగా పాటించి స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లో జిల్లాను మొదటి స్థానంలో నిలిపి సిరిసిల్లకు ప్రత్యేక గుర్తింపు తీసుకువద్దామని పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ అంబాసిడర్, సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో సిరిసిల్ల అభివృద్ధిలో ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. క్లీన్ సిటీగా గతంలో తీసుకున్న స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌ను కొనసాగించేందుకు అధికారులు చేస్తున్న కృషికి ప్రజల భాగస్వామ్యం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ర్యాంక్ సాధించడం వల్ల మున్సిపాల్టీతోపాటు సిరిసిల్ల ప్రజలందరికీ దేశవ్యాప్త గుర్తింపు వస్తుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ రమణాచారి విద్యార్థులతో 'స్వచ్ఛత' ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, కమీషనర్ కేవీ రమణాచారి, పత్తిపాక మోహన్, టమటం రామానుజమ్మ, డా.శోభారాణి, చింతోజు భాస్కర్, గుండ్లపల్లి పూర్ణచందర్, మంచె శ్రీనివాస్, బుర్ర నారాయణగౌడ్, కొండ అనూష, పత్తిపాక పద్మ, దిడ్డి మాధవి, దార్నం అరుణ, బత్తుల వనజ, ఉప్పల విఠల్‌రెడ్డి, వెంగళ లక్ష్మినర్సయ్య, మున్సిపల్ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు